


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 385 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శుక్రవారం 4 ఏప్రిల్ 2025 | వెల : 4/-


## రాజ్యసభలో వక్ఫ్ బిల్లు



- వక్ఫ్ బోర్డులలో మహిళలకు ప్రాధాన్యం.. గిరిజన ఆస్తులకు రక్షణ కల్పిస్తూ వక్ఫ్ బిల్లు సవరణ
- లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం..
- రాజ్యసభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు
- వక్ఫ్ ఆస్తుల నిర్వహణపై కేంద్ర మంత్రి రిజిజు స్పష్టీకరణ
- వక్ఫ్ బోర్డులలో మహిళలకు ప్రాధాన్యం.. గిరిజన ఆస్తులకు రక్షణ కల్పిస్తూ వక్ఫ్ బిల్లు సవరణ
- ఇప్పటికే లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం

*కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేడు రాజ్యసభలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం పొందిన మరుసటి రోజే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. వక్ఫ్ ఆస్తులను ముస్లిమేతరులు నిర్వహిస్తారనే తప్పుడు అభిప్రాయాన్ని ప్రతిపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని, అందులో నిజం లేదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు భారీ భూ బ్యాంకును కలిగి ఉన్నప్పటికీ ముస్లిం సమాజం ఎలా బాధపడుతోందో సచార్ కమిటీ నివేదిక పేర్కొన్న వైనాన్ని ఆయన ఉటంకించారు.*

## అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు
- భారీ వర్షాల వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడండి
- హైదరాబాద్ నగరంలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలి
- భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని నగరంలో లోతట్టు ప్రాంతాలు జలమయం



**హైదరాబాద్**

నగరంలో భారీ వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి ఆదేశించారు. ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా తగిన చర్యలు చేపట్టాలని - మిగతా3లో



## కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం

- డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నాం
- వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నాం
- అమెరికా కొత్త వాణిజ్య విధానం వ్లల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుంది

## నేతలు మరింత కష్టపడాలి

- సోనియాతో నేతల భేటీ
- బీసీలకు మంత్రి పదవులపై చర్చ
- సోనియాగాంధీ దిశానిర్దేశం
- మంత్రివర్గ విస్తరణపై సుదీర్ఘ చర్చ



**న్యూఢిల్లీ**

ఢిల్లీ పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీని తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం కలిశారు. జంతర్ మంతర్‌లో బీసీ రిజర్వేషన్ల ధర్నా వివరాలను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మరో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వివరించారు. మంత్రులు, ఎంపీలను సోనియా గాంధీ ఆప్యాయంగా పలకరించారు. ఢిల్లీ పర్యటనలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బృందం బిజీగా ఉన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీని కలిశారు. మర్యాదపూర్వకంగా అధిష్టానం - మిగతా3లో

## న్యాయమూర్తులంతా ఆస్తుల వివరాలు వెల్లడించాలి

- న్యాయమూర్తుల ఆస్తులపై కీలక నిర్ణయం
- న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా సీజేఐ నిర్ణయం
- ఫుల్‌కోర్టు సమావేశంలో తమ ఆస్తులను భారత న్యాయమూర్తికి వెల్లడించేందుకు అంగీకారం
- గతంలో కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలపై కొంతమేర చర్చ జరిగింది.
- ప్రతి ఏడాదీ క్రమంగా తమ ఆస్తుల వివరాలను భారత ప్రధాన న్యాయమూర్తికి వెల్లడించాలి

## కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల కొట్టివేతపై స్టే



- చెట్లను నరికేస్తారా? ఇది చాలా సీరియస్ విషయం
- సర్కార్‌పై 'సుప్రీం' ఆగ్రహం
- "అంత అత్యవసరంగా చెట్లను నరకాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?
- సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఏం చేస్తున్నారు?
- పర్యావరణ విధ్వంసంపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఇలా ఎలా చేస్తారు?

**న్యూఢిల్లీ**

హెచ్‌సీయూ భూముల వివాదంపై దేశ సర్వోన్నత న్యాయ స్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. పర్యావరణ విధ్వంసం చాలా తీవ్రమైన విషయమన్న సుప్రీం కోర్టు.. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకుంటారా? అని తెలంగాణ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేత సహా అన్ని పనులను తక్షణమే నిలిపివేయాలంటూ గురువారం స్టే ఆదేశాలు జారీ చేసింది.వరుసగా మూడు రోజులు సెలవు రావడంతో పోలీసుల సాయంతో హెచ్‌సీయూ భూముల్లో పెద్ద ఎత్తున చెట్లు నరికేశారని ఫిర్యాదు సుప్రీం కోర్టుకు చేరింది. ఈ పిటిషన్‌పై మధ్యాహ్నం తర్వాత జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వంపై న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. "అంత అత్యవసరంగా చెట్లను నరకాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చింది?. సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఏం చేస్తున్నారు?. పర్యావరణ విధ్వంసంపై సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఇలా ఎలా చేస్తారు?. చట్టాన్ని మీ చేతుల్లోకి తీసుకుంటారా?. ఇది చాలా తీవ్రమైన విషయం. - మిగతా3లో



## చైనాకు అమెరికా సుంకాల దెబ్బ

- భారత్‌కు ఫేవర్ అంటున్న నిపుణులు
- చైనాపై 65 శాతానికి మించి అమెరికా సుంకాలు
- భారత్ పై అమెరికా సుంకాలు 27 శాతమేనంటున్న నిపుణులు
- భారత్‌కు అనుకూలంగా మారనున్న వాణిజ్య పరిస్థితులు
- ఎలక్ట్రానిక్స్ ఎగుమతుల్లో భారీ వృద్ధికి అవకాశం
- ఎలక్ట్రిక్ వాహన రంగంలో అవకాశాలు

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ తుది తీర్పును రిజర్వ్ చేసిన 'సుప్రీం కోర్టు'



- స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవు
- మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైంది
- ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారు
- రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైందని.. ప్రస్తుత అంశానికి సరిపోదని
- సీఎం మాటలు కోర్టు ధిక్కారం కిందకు తీసుకోవాల్సి వస్తుంది
- తాము సంయమనం పాటిస్తున్నాం

**న్యూ ఢిల్లీ**

ఎమ్మెల్యేలు పార్టీ మారిన వ్యవహారంపై సుప్రీంకోర్టులో గురువారం మరోసారి విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్ బెంచ్ ఎదుట స్పీకర్ కార్యదర్శి తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. స్పీకర్ నిర్ణయానికి కాలపరిమితి విధింపుపై ఇప్పటి వరకు ఎలాంటి తీర్పులు లేవన్నారు. మణిపూర్ వ్యవహారం పూర్తిగా భిన్నమైందని.. ఆ ఒక్క విషయాన్ని ప్రత్యేకంగా పరిగణించారని - మిగతా3లో

# చైనాకు అమెరికా సుంకాల దెబ్బ



అమెరికా, చైనా మధ్య వాణిజ్య యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, అమెరికా సుంకాల భారం చైనాపై ఎక్కువగా పడుతోంది. దీనివల్ల భారతీయ ఎగుమతులకు కొత్త అవకాశాలు తెరుచుకోనున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. చైనాపై అమెరికా సుంకాలు 65% లేదా అంతకంటే ఎక్కువ ఉండగా, భారత్‌పై సుంకాలు 27% మాత్రమే ఉన్నాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో భారతీయ ఉత్పత్తులకు మరింత గిరాకీ లభిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. మార్కెట్ వర్గాల ప్రకారం... ముఖ్యంగా సాంకేతిక ఉత్పత్తులు, ఎలక్ట్రానిక్స్, రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు వంటి రంగాల్లో భారత్ దూసుకుపోయే అవకాశం ఉంది. ఈ విషయంపై ఈవై ఇండియా ట్రేడ్ పాలసీ లీడర్ అగ్నేశ్వర్ సేన్ మాట్లాడుతూ, ఇతర ప్రాంతీయ ఎగుమతిదారులపై తీవ్ర ప్రభావం చూపే రంగాలలో భారతదేశానికి పోటీతత్వం పెరిగే అవకాశం ఉంది అన్నారు. అంతేకాకుండా, ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి సప్లై చెయిన్ వ్యవస్థలను పునర్నిర్మించాలని, ఆసియాలోని ఎఫ్ టీఏ భాగస్వాములతో సహకరించాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరంలో భారత్ 10 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తులను అమెరికాకు ఎగుమతి చేసింది. రాబోయే సంవత్సరాల్లో పాలసీ మద్దతు, అనుకూల పన్ను విధానం ఉంటే ఈ సంఖ్య 100 బిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని ఐసీఈఏ అంచనా వేసింది. భారత్, అమెరికా మధ్య సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదిరితే, భారత ఎలక్ట్రానిక్స్ వాణిజ్యం మరింత వృద్ధి చెందుతుందని ఐసీఈఏ ఛైర్మన్ పంకజ్ మొహింద్రూ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తక్కువ ధర కలిగిన కార్ల విభాగంలో భారతదేశ ఎలక్ట్రిక్ వాహన రంగం అమెరికా మార్కెట్‌లో ఎక్కువ వాటాను పొందే అవకాశం ఉందని ఈవై ఇండియా పార్టనర్ సౌరభ్ అగర్వాల్ అన్నారు. 2023లో చైనా ఆటో మొబైల్, విడిభాగాల ఎగుమతులు 17.99 బిలియన్ డాలర్లుగా ఉండగా, భారత్ ఎగుమతులు 2.1 బిలియన్ డాలర్లు మాత్రమే. ఈ వ్యత్యాసాన్ని అధిగమించడానికి ప్రభుత్వం పీఎల్ఐ పథకాన్ని మరింత మెరుగుపరచాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా సుంకాల నేపథ్యంలో చైనాకు ఎదురుదెబ్బ తగలడం, భారత్‌కు కలిసిరావడం అనేది ఆర్థికంగా ఒక ముఖ్య పరిణామం అని... దీనిని సద్వినియోగం చేసుకుంటే, భారతీయ ఎగుమతులు కొత్త శిఖరాలను అధిరోహించగలవని నిపుణులు పేర్కొన్నారు.

# 'సుప్రీం' తీర్పును అంగీకరించబోం..
# నోట్ల కట్టలతో దొరికిన జడ్జిని ఏం చేశారు?

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో 25 వేల మంది టీచర్ల నియామకాలను రద్దుచేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. న్యాయ వ్యవస్థపై తమ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉందని.. అయినప్పటికీ ఈ తీర్పును అంగీకరించబోమని అన్నారామె. ఈ దేశ పౌరురాలిగా నాకు ప్రతీ హక్కు ఉంటుంది. అలా.. మానవతా ధృక్పథంతో నా అభిప్రాయం తెలియజేస్తున్నా. న్యాయమూర్తులపై అపారమైన గౌరవం ఉన్నప్పటికీ ఈ తీర్పును నేను అంగీకరించబోను. అయినప్పటికీ ప్రభుత్వపరంగా కోర్టు చెప్పినట్లు నడుచుకుంటాం. స్కూల్ సర్వీస్ కమిషన్‌ను రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ తిరిగి ప్రారంభించాలని కోరినట్లు తెలిపారామె. ఈ క్రమంలోనే ఢిల్లీ నోట్ల కట్టల జడ్జి అంశాన్ని ఆమె ప్రస్తావించారు. ఒక సిట్టింగ్ జడ్జి నివాసంలో నోట్ల కట్టలు దొరికితే కేవలం ట్రాన్స్‌ఫర్‌తో సరిపెడతారా?. అదే నియామకాల్లో మోసం జరిగిందని మొత్తం ప్రక్రియనే రద్దు చేస్తారా?. అలాంటప్పుడు వీళ్లను(అభ్యర్థులను) ఎందుకు బదిలీతో సరిపెట్టకూడదు అని మమతా అన్నారు. అలాగే.. నియామకాల రద్దుకు సంబంధించి ఆదేశాలు ఇచ్చిన తొలి జడ్జి ఇప్పుడు బీజేపీ ఎంపీగా(అభిజిత్ గంగోపాధ్యాయను



ఉద్దేశించి..) ఉన్నారని, ఈ తీర్పు వెనుక బీజేపీ, సీపీఎంల కుట్ర దాగుంది అని అన్నారామె. బెంగాల్ విద్యా వ్యవస్థ కుప్పకూల్చాలని బీజేపీ ఉవ్విళ్లూరుతోందని మండిపడ్డారామె. బెంగాల్‌లో 25 వేల మంది టీచర్లు, నాన్ టీచింగ్ స్టాఫ్ నియమకాలను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఇవాళ సుప్రీం కోర్టు ఆ తీర్పును సమర్థించింది. ఈ నియామకాల ప్రక్రియ మొత్తం మోసపూరితంగా జరిగినట్లు స్పష్టమవుతోంది. తిరిగి సరిదిద్దుకోలేని కళంకం ఇది. ఎలాంటి మోసానికి పాల్పడకుండా ఎంపికైన అభ్యర్థులు కూడా బాధపడాల్సి వస్తోందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. హైకోర్టు తీర్పు విషయంలో ఎలాంటి జోక్యం చేసుకోబోమని చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ ఖన్నా నేతృత్వంలోని బెంచ్ స్పష్టం చేసింది. అయితే సుప్రీం కోర్టు వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ మమతా బెనర్జీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కొందరి కారణంగా.. అంతమందిని శిక్షించడం ఏంటని ప్రశ్నించారామె. ఇది కేవలం 25 వేల మంది అభ్యర్థులకు మాత్రమే సంబంధించిన విషయం కాదని.. వాళ్ల కుటుంబాలకు సంబంధించిన అంశమని అన్నారామె. 2016లో జరిగిన 25 వేల టీచర్ల నియామకాల్లో అక్రమాలు జరిగినట్లు గతంలో పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు ఈ నియామకాలను రద్దు చేసింది. దీన్ని సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈక్రమంలో విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. హైకోర్టు తీర్పుపై జోక్యం చేసుకునేందుకు సరైన కారణాలు లేవని పేర్కొంది. మూడు నెలల్లో కొత్తగా టీచర్ల నియామకాలు చేపట్టాలని ఆదేశించింది.

# రాజ్యసభలో వక్ఫ్ బిల్లు

**న్యూఢిల్లీ :** కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు నేడు రాజ్యసభలో వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. లోక్‌సభలో 12 గంటల సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదం పొందిన మరుసటి రోజే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు.వక్ఫ్ ఆస్తులను ముస్లిమేతరులు నిర్వహిస్తారనే తప్పుడు అభిప్రాయాన్ని ప్రతిపక్షాలు వ్యాప్తి చేస్తున్నాయని, అందులో నిజం లేదని రిజిజు స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డు భారీ భూ బ్యాంకును కలిగి ఉన్నప్పటికీ ముస్లిం సమాజం ఎలా బాధపడుతోందో సచార్ కమిటీ నివేదిక పేర్కొన్న వైనాన్ని ఆయన ఉటంకించారు.రాజ్యసభలో రిజిజు మాట్లాడుతూ కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం 2013లో వక్ఫ్ బిల్లుకు సవరణలు చేసిందని, ఆ తప్పులను తాము తాజాగా చేసిన సవరణలు ఎలా సరిదిద్దుతాయో కూడా వివరించి చెప్పారు. వక్ఫ్ ఆస్తుల దుర్వినియోగాన్ని 2013లో సెలెక్ట్ కమిటీ అంగీకరించిందని, దేశంలోనే ఇది మూడవ అతిపెద్ద భూ యజమానిగా ఉన్నప్పటికీ, మైనారిటీ వర్గానికి ప్రయోజనం చేకూర్చేందుకు వనరులను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైందని అన్నారు.వక్ఫ్ బోర్డుల కూర్పు గురించి వివరిస్తూ... కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో వక్ఫ్ బోర్డుల పాలకవర్గాల్లో మహిళా సభ్యులను చేర్చడానికి సంబంధించి ఒక ముఖ్యమైన సంస్కరణను తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. కేంద్ర వక్ఫ్ మండలిలో 10 మంది సభ్యులు ఉంటారని, అందులో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని, నలుగురు వ్యక్తులు భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి వంటి జాతీయ స్థాయి ప్రముఖులు ఉంటారని కిరణ్ రిజిజు వివరించారు. రాష్ట్రాల్లోని వక్ఫ్ బోర్డులో 11 మంది సభ్యులు ఉంటారని, అందులో ముగ్గురు ముస్లిమేతరులు ఉండవచ్చని, ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని ఆయన అన్నారు.వక్ఫ్ బోర్డులోని సెక్షన్ 40ను రద్దు చేశామని, దీని ద్వారా ఏ ఆస్తి అయినా తమదేనని మతపరమైన సంస్థ క్లెయిమ్ చేసే అధికారం ఉండేదని తెలిపారు. ప్రభుత్వ భూమిని వక్ఫ్ క్లెయిమ్ చేయకూడదని, షెడ్యూల్డ్ తెగల ఆస్తులను మార్చడానికి వీల్లేదని, వాటిని వక్ఫ్ ఆస్తులుగా ప్రకటించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు రెండు పెద్ద సవరణలను చేశామని రిజిజు రాజ్యసభకు తెలియజేశారు.



భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల నిర్వహణ, నియంత్రణకు సంబంధించి 1995లో వక్ఫ్ చట్టం అమలులోకి వచ్చింది. అయితే, ఈ చట్టం లోపభూయిష్టంగా ఉందంటూ మోదీ సర్కారు సవరణ తీసుకొచ్చింది. దీనికి నిన్న లోక్ సభ ఆమోదముద్ర వేసింది. ఇంతకీ ఈ మార్పుల సంగతి ఒక్కసారి చూద్దాం. 1995 లో చట్టం ముస్లిం సమాజంలో దానధర్మాల ఆస్తులను మతపరమైన, సామాజిక ఉద్దేశాల కోసం రక్షించడానికి రూపొందింది. అయితే, దీనిలో కొన్ని లోపాలు అవినీతి, ఆస్తుల దుర్వినియోగం, పారదర్శకత లేమి కారణంగా కేంద్ర ప్రభుత్వం 2025లో వక్ఫ్ (సవరణ) బిల్లును ప్రవేశపెట్టింది. 1995 చట్టం ప్రకారం వక్ఫ్ అనేది ముస్లిం చట్టం కింద ఒక వ్యక్తి తన ఆస్తిని మతపరమైన, దాతృత్వ ఉద్దేశాల కోసం శాశ్వతంగా అంకితం చేయడం. ఇది మూడు రకాలుగా ఏర్పడుతుంది: 1) ప్రకటన ద్వారా, 2) దీర్ఘకాల వినియోగం ఆధారంగా (వక్ఫ్ బై యూజర్), 3) వారసత్వం అంతరించినప్పుడు (వక్ఫ్-అలల్-ఔలాద్). ఈ చట్టం కింద వక్ఫ్ బోర్డులకు ఆస్తులను నిర్వహించే, వాటిని వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉంది. సర్వే కమిషనర్ ఆస్తుల సర్వే చేస్తారు. వివాదాలను వక్ఫ్ ట్రిబ్యునల్స్ పరిష్కరిస్తాయి, వీటి నిర్ణయాలు అంతిమంగా పరిగణిస్తారు. ఈ చట్టం ప్రకారం, వక్ఫ్ బోర్డు సభ్యులు ముస్లింలు మాత్రమే కావాలి, ఆస్తులపై బోర్డుకు పూర్తి నియంత్రణ ఉంటుంది. అయితే, ఈ విధానంలో పారదర్శకత లేకపోవడం, ఆస్తుల దుర్వినియోగం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఉదాహరణకు కొన్ని రాష్ట్రాల్లో వక్ఫ్ బోర్డులు ప్రభుత్వ ఆస్తులను కూడా వక్ఫ్‌గా ప్రకటించడం వివాదాస్పదమైంది. ఇక, కొత్తగా తెచ్చిన 2025 బిల్లు వక్ఫ్ చట్టాన్ని "యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్‌మెంట్, ఎంపవర్‌మెంట్, ఎఫిషియెన్సీ అండ్ డెవలప్‌మెంట్ యాక్ట్"గా పేరు మార్చుతోంది. ఈ బిల్లు పారదర్శకత, సాంకేతికత ఆధారిత నిర్వహణను లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త నిబంధనల ప్రకారం, వక్ఫ్ ఆస్తిగా ప్రకటించాలంటే ఆ వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాం ఆచరించి ఉండాలి. ఆస్తి అతని సొంతం కావాలి. తాజా చట్టంలో "వక్ఫ్ బై యూజర్" నిబంధన తొలగించబడింది. వక్ఫ్-అలల్-ఔలాద్‌లో స్త్రీలతో సహా వారసుల హక్కులు కాపాడబడతాయి. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుండి జిల్లా కలెక్టర్‌కు మారింది. వక్ఫ్ ఆస్తుల వివరాలు ఆరు నెలల్లో కేంద్రీయ పోర్టల్‌లో నమోదు చేయాలి. వక్ఫ్ బోర్డుల్లో ఇద్దరు స్త్రీలతో పాటు ఇద్దరు ముస్లిం కాని సభ్యులను చేర్చాలి. ట్రిబ్యునల్ నిర్ణయాలు అంతిమం కావు. 90 రోజుల్లో హైకోర్టులో అప్పీల్ చేయవచ్చు. సెక్షన్ 40 తొలగించబడి, వక్ఫ్ బోర్డులు ఏకపక్షంగా ఆస్తులను వక్ఫ్‌గా ప్రకటించే అధికారం ఉండదు. 1995 చట్టం వక్ఫ్ ఆస్తుల రక్షణపై దృష్టి పెట్టగా, 2025 బిల్లు పారదర్శకత, దుర్వినియోగ నివారణ, స్త్రీల హక్కుల సంరక్షణకు ప్రాధాన్యత ఇచ్చింది. అయితే, వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తి తగ్గడం, ప్రభుత్వ జోక్యం పెరగడం వివాదాస్పదమైంది. ఈ సవరణలు ముస్లిం సమాజ ఆస్తుల నిర్వహణలో కొత్త దశను తెస్తాయా లేదా అన్నది చూడాలి.

## భర్తపై భార్య దాడి
## సీసీటీవీలో రికార్డు .. కోర్టుకు సమర్పించిన భర్త

**భోపాల్ :** ఓ భార్య చాలా పైశాచికంగా, క్రూరంగా ప్రవర్తించింది. ఆమె అలా చేస్తున్న విషయం బయటికి చెప్తే.. ఈ సమాజం నమ్ముతుందో లేదో అని ఓ భర్త కెమెరాలను నమ్ముకున్నాడు. తనపై ప్రతి రోజు తన భార్య జరుపుతున్న హింసను ఎలాగైనా బయటపెట్టాలని తన బెడ్‌రూమ్‌లో రహస్య కెమెరా పెట్టాడు. ఎప్పటిలానే తన ఆ భార్య తన భర్తపై బెడ్ మీద హింసించడం మొదలుపెట్టింది. ఆ దృశ్యాలన్ని ఆ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. ఆ వీడియో తీసుకొని.. భర్త నేరుగా వెళ్లి పోలీసులకు చూపించాడు. దాంతో పోలీసులు కూడా ఆశ్చర్యపోయి.. వామ్మో ఈమె మామూలు ఆడది కాదంటూ ఆమెపై కేసు నమోదు చేశారు.ఇంతకీ ఆ భార్య ఎలా వేధించింది, ఎందుకు హింసింది అనే విషయానికి వస్తే.. మధ్యప్రదేశ్‌లోని పన్నాలో ఇద్దరు దంపతులు కాపురం ఉంటున్నారు. కాగా, ఆ భార్యకు డబ్బు పిచ్చి, డబ్బు, బంగారం, వెండి ఇవ్వాలంటూ తరచూ భర్తను వేధించేది. చాలా సార్లు తన తల్లి సమక్షంలోనే దాడి కూడా చేసేది. తన భార్య చేస్తున్న హింసను తట్టుకోలేకపోయిన అతను రహస్య కెమెరాలు పెట్టి, తన భార్య నిజ స్వరూపం, తనను ఎలా కొట్టి హింసిస్తుందో ఈ సమాజానికి తెలిసేలా చేశారు. తన భార్య ఈ విధంగా తనను శారీరంగా వేధిస్తోందంటూ ఆ వీడియో చూపించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా, ఆ మహిళ తన భర్తపై దాడి చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## కొత్త అవకాశాలను అధ్యయనం చేస్తున్నాం



**న్యూఢిల్లీ :** అమెరికా దేశాధ్యక్షుడిగా పాలన పగ్గాలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు పరస్పర సుంకాలు విధిస్తూ ముందుకు వెళ్తున్నారు. ఈ అంశంపై భారత వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం స్పందించింది. డొనాల్డ్ ట్రంప్ విధించిన 27 శాతం సుంకాల వల్ల ఎదురయ్యే చిక్కులను జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని వెల్లడించింది. అలాగే అమెరికా కొత్త వాణిజ్య విధానంలోని అభివృద్ధి కారణంగా తలెత్తే కొత్త అవకాశాలను సైతం అధ్యయనం చేస్తున్నామని తెలిపింది. వికసిత భారత్‌ను దృష్టిలో పెట్టుకొని.. దేశంలోని పరిశ్రమలు, ఎగుమతిదారులతో సహా వాటాదారులతో చర్చలు జరుపుతూన్నామని వివరించింది. అలాగే సుంకాల అంచనాలతో పాటు ఎదురయ్యే పరిస్థితులను సైతం అంచనా వేస్తున్నామని పేర్కొంది. అమెరికా కొత్త వాణిజ్య విధానం వల్ల కలిగే అవకాశాలను సైతం అధ్యయనం చేస్తుందని తెలిపింది. ఇక అమెరికా అధ్యక్షుడు అన్ని వాణిజ్య భాగస్వాముల నుంచి దిగుమతులపై 10 నుంచి 50 శాతం వరకు అదనపు విలువలకు తగ్గట్లుగా సుంకాలు విధిస్తూ పరస్పర సుంకాలపై ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశారని వాణిజ్యం, పరిశ్రల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. 2025, ఏప్రిల్ 5వ తేదీ నుంచి 10 శాతం బేస్ లైన్ సుంకం అమల్లోకి వస్తుందంది. ఏప్రిల్ 9వ తేదీ నుంచి అదనపు విలువలకు తగ్గట్లు విధుల సుంకం అమల్లోకి రానుందని పేర్కొంది. భారత్ నుంచి దిగుమతులపై 27 శాతం సుంకాన్ని యూఎస్ దేశాధ్యక్షుడు ట్రంప్ విధించారు. అలాగే యూరోపియన్ యూనియన్‌కు 20 శాతం, జపాన్‌కు 24 శాతంతోపాటు దక్షిన కొరియాకు 25 శాతం సుంకం విధించారు. వైట్‌హౌస్‌లో ట్రంప్ మీడియాలో మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తన స్నహితుడని తెలిపారు. తమతో ఆయన సరిగ్గా వ్యవహరించడం లేదన్నారు. వాళ్లు మా నుంచి 52 శాతం సుంకం వసూల్ చేస్తున్నారన్నాని చెప్పిన సంగతి తెలిసిందే.

## న్యాయమూర్తులంతా
## ఆస్తుల వివరాలు వెల్లడించాలి



**న్యూఢిల్లీ :** న్యాయమూర్తుల ఆస్తుల వివరాలకు సంబంధించి కీలక నిర్ణయం వెలువడింది. ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాల వెల్లడికి న్యాయమూర్తులు ఏకగ్రీవంగా అంగీకారం తెలిపారు. ప్రతి ఏడాదీ క్రమంగా తమ ఆస్తుల వివరాలను భారత ప్రధాన న్యాయమూర్తికి వెల్లడించడానికి న్యాయమూర్తులు అంగీకరించారు. న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని కూడా సీజేఐ నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్ల కట్టలు లభించిన నేపథ్యంలో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించడంపై సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఫుల్‌కోర్టు సమావేశంలో తమ ఆస్తులను భారత న్యాయమూర్తికి వెల్లడించేందుకు అంగీకరించారు. గతంలో కూడా సుప్రీం కోర్టు న్యాయమూర్తుల ఆస్తుల వివరాలపై కొంతమేర చర్చ జరిగింది. 2009లో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను స్వచ్ఛందంగా వెల్లడించాలని కొంతమంది పేర్కొన్నారు. దానిపై ఒత్తిడి పెరిగినప్పటికీ ఆస్తుల ప్రకటన అనేది స్వచ్ఛందంగా ఎవరైనా వెల్లడించవచ్చు కానీ... కచ్చితంగా వెల్లడించాలన్న నియమం లేదు. న్యాయమూర్తుల ఆస్తులకు సంబంధించి అనేక చర్చలు జరిగాయి. ఆ సమయంలో పలువురు న్యాయమూర్తులు స్వచ్ఛందంగా తమ ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు ముందుకు వచ్చారు కూడా. కానీ మరికొందరు మాత్రం దాన్ని వ్యక్తిగత స్వేచ్ఛగా భావించారు. అయితే ప్రస్తుతం ఫుల్ కోర్టు సమావేశంలో ఆస్తుల వివరాలను వెల్లడించేందుకు న్యాయమూర్తులంతా ఏకగ్రీవంగా అంగీకరించడం ఇదే తొలిసారి. దీని వల్ల న్యాయవ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగే అవకాశం ఉంది అనేది జడ్జిలు చెబుతున్నారు. న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన అనేది చారిత్రాత్మకమైన నిర్ణయం. ఇంతకు ముందు కేవలం సీబీఐ మాత్రమే ఆస్తుల వివరాలను వెల్లడించడం జరిగేది.. కానీ వాటిని వెబ్‌సైట్‌లో పెట్టలేదు. కానీ ఇప్పుడు సీజేఐ, ఇతర న్యాయమూర్తులు అందరూ కూడా తమ ఆస్తుల వివరాలను వెల్లడించాలని నిర్ణయించుకున్నారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా ఈ విషయంపై దర్యాప్తు చేయడానికి ముగ్గురు న్యాయమూర్తుల కమిటీని ఏర్పాటు చేశారు. జస్టిస్ యశ్వంత్ వర్మకు కొంతకాలం పాటు ఎలాంటి న్యాయపరమైన బాధ్యతలను అప్పగించకూడదని కూడా నిర్ణయించారు.జస్టిస్ యశ్వంత్ వర్మ 2014 అక్టోబర్ లో అలాహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అలహాబాద్ హైకోర్టులో జడ్జీగా ఏడేళ్లు పనిచేసిన తర్వాత, 2021 అక్టోబర్ 11న దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఆయన చాలా కీలక తీర్పులు ఇచ్చారు.అయితే ఆయన తన ఇంట్లో దొరికిన తన డబ్బు తనది కాదని అంటున్నారు. ఈ ఘటన బయటపడిన తర్వాత న్యాయవ్యవస్థలో జవాబుదారీదనం పై చర్చ పెరిగింది. ఈ క్రమంలో న్యాయవ్యవస్థపై ప్రజల్లో మరింత విశ్వసనీయత పెరిగేలా చేయడానికి కొన్ని సంస్కరణలు అవసరమని చాలా మంది మీడియాలో.. సోషల్ మీడియాలో మాట్లాడటం ప్రారంభిచారు. న్యాయమూర్తులను నియమించే కొలీజియం వ్యవస్థపైనా చర్చ జరుగుతోంది.

# కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల కొట్టివేతపై స్టే

-మొదటిపేజీ తరువాయి

అవసరమైతే సీఎస్‌పై తీవ్ర చర్యలు తీసుకుంటాం" అంటూ తదుపరి ఆదేశాలిచ్చేదాకా అన్ని పనులు నిలిపివేయాలని ఆదేశించింది. ఒకవేళ ఉల్లంఘనలు గనుక జరిగితే సీఎస్‌దే బాధ్యత అని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు. ఇక.. హెచ్‌సీయూ భూములపై తెలంగాణ ప్రభుత్వం వేసిన కమిటీ నుంచి జీహెచ్ఎంసీ కమిషనర్‌తో పాటు పలువురు అధికారులను తొలగించింది. ఈ నెల 16వ తేదీకల్లా పర్యావరణ కమిషన్ పర్యటించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. అమికస్ క్యూరీని రిట్ పిటిషన్‌తయారు చేయాలని సూచించింది. తెలంగాణ సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చిన సుప్రీం కోర్టు.. అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశించింది.

కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల కొట్టివేతపై సుప్రీంకోర్టు స్టే అంతకు ముందు.. ఈ ఉదయం ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం ప్రభుత్వం విక్రయించాలనుకున్న కంచ గచ్చిబౌలి భూముల్ని వెంటనే సందర్శించాలని, ఇవాళ మధ్యాహ్నం 3.30గం. లోపు నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. ఆ సమయంలో.. 30 ఏళ్లుగా భూమి వివాదంలో ఉందని, అటవీ భూమి అని ఆధారాలు లేవని ప్రభుత్వం తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. అయినప్పటికీ పర్యావరణ విధ్వంసాన్ని చూస్తూ ఊరుకోబోమని సుప్రీం కోర్టు తాజా విచారణతో ఉద్ఘాటించింది.

**కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల కొట్టివేతపై హైకోర్టు స్టే**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో చెట్లు కొట్టివేతపై హైకోర్టు స్టే విధించింది. ఈ నెల 7 వరకు చెట్లు కొట్టొద్దని హైకోర్టు స్టే ఇచ్చింది. కోర్టు ఆదేశాలున్నప్పటికీ చెట్ల కొట్టివేత కొనసాగుతోందని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించారు. కౌంటర్ దాఖలు చేయాలని




ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు ఈనెల 7కు హైకోర్టు వాయిదా వేసింది. కాగా, చెట్లు నరకడాన్ని వెంటనే ఆపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు బుధవారం ఆదేశించిన సంగతి తెలిసిందే. మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసే వరకు అక్కడ ఎలాంటి పనులు చేయొద్దని ఏసీజే జస్టిస్ సుజోయ్ పాల్, జస్టిస్ రేణుక యారా ధర్మాసనం తేల్చిచెప్పింది. సుదీర్ఘ వాదప్రతివాదనల వల్ల సమయం ముగియడంతో తదుపరి విచారణను నేటికి వాయిదా వేసింది. ఇవాళ(గురువారం) విచారణ జరిపిన న్యాయస్థానం.. చెట్లు కొట్టివేతపై స్టే విధించింది. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీఐఐసీ)కి బదిలీ చేసి చదును చేయడాన్ని వెంటనే ఆపాలని కోరుతూ హైకోర్టులో రెండు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు (పిల్స్) దాఖలయ్యాయి. 'ఐటీ, ఇతర అవసరాల కోసం ఎకరం రూ. 75 కోట్ల మేర సంస్థలకు కేటాయించేలా కంచ గచ్చిబౌలి సర్వే నంబర్ 25లోని 400 ఎకరాల అటవీ భూమిని టీజీఐఐసీకి సర్కార్ కేటాయించింది. ఈ మేరకు గతేడాది జూన్ 26న రెవెన్యూ శాఖ తీసుకొచ్చిన జీవో 54ను కొట్టేయాలి. అక్కడ 40 జేసీబీ తవ్వకాలతో సర్కార్ చెట్లను తొలగిస్తూ వృక్ష, జంతుజాలాన్ని నాశనం చేస్తోంది' అని పిటిషనర్లు ఆరోపించారు.

# గులాబీ నేతల్లో కొత్త జోష్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నేతల్లో ప్రస్తుతం ఆనందం కనిపిస్తుంది. వచ్చే ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని భావిస్తున్నారు. అందుకే నేతలతో పాటు రోడ్డు మీదకు క్యాడర్ చేరుకుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు తెలియజేస్తుంది. కాంగ్రెస్ ఇచ్చి ఆరు గ్యారంటీలే తమను ఈసారి అధికారానికి తెస్తాయని నమ్ముతున్నారు. గ్యారంటీలు అందరికీ అందకపోవడంతో పాటు కేసీఆర్ తన హయాంలో అమలు చేసిన పథకాలను ఇప్పటివరకూ అమలు చేయకపోవడం తమకు ప్లస్ పాయింట్ గామారుతుందని అంచనా వేస్తున్నారు. ప్రధానంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటివి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ ఇంత వరకూ అమలు చేయకపోవడంపై ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని గమనించింది. జిల్లాల్లో, మండలాల్లో బీఆర్ఎస్ నేతలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన ఇందుకు కారణమని చెప్పారు. కల్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదు, తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ ఎన్నికలకు ముందు వాగ్దానం చేయడం, ఇప్పటికే అనేక పెళ్లిళ్లు జరిగిపోవడంతో వారు తమకు రావాల్సిన డబ్బులు రాలేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అనేక పథకాలు అమలు చేసినా అవి కొందరికే అమలుకావడం కూడా తమకు కలసి వస్తుందని నమ్ముతున్నారు ఇక హ్యాపీస్ సోషల్ మీడియాలో కూడా... దీంతో పాటు సోషల్ మీడియాలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ రెండు అడుగుల ముందే ఉంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్



ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని తప్పుపడుతూ బీఆర్ఎస్ సోషల్ మీడియా వింగ్ పోస్టులు పెడుతుంది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వివాదంపై కూడా బీఆర్ఎస్ సోషల్ మీడియాదే పైచేయిగా మారింది. దీంతో పాటు ఇటీవల కొన్ని సర్వే సంస్థలు వెల్లడిస్తున్న నివేదికలు కూడా తమకు అనుకూలంగా ఉన్నాయని, తమ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందా? అని ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం జరిగిన తర్వాత కేసీఆర్ కూడా ప్రజల్లోకి వచ్చే అవకాశముందని ఇక కాంగ్రెస్ పార్టీకి చుక్కలు కనిపిస్తాయంటున్నారు.

# ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లు
# మరో నెల గడువు పెంచిన ప్రభుత్వం

**హైదరాబాద్ :** లేఅవుట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. ఎల్ఆర్ఎస్ ఆదాయం, అప్లికేషన్లపై అధికారులు ప్రకటన చేశారు. ఎల్ఆర్ఎస్ ద్వారా రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం వచ్చిందని ప్రకటించారు. 6.87 లక్షల ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ప్రాసెస్ చేశామని తెలిపారు.అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ తెలంగాణ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ అమలు చేస్తుంది. మార్చి 31 వరకు ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన వారి 25 శాతం రాయితీ కూడా కల్పించింది. ఎల్ఆర్ఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం సమకూరింది. ఈ మేరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల వివరాలను అధికారులు ప్రకటించారు. కాగా మరో నెల రోజుల పాటు ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించారు

**ఎల్ఆర్ఎస్ వివరాలు**

మున్సిపాలిటీలలో మొత్తం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 15.27 లక్షలు
రిజెక్ట్ అయిన దరఖాస్తులు- 15,894
ప్రాసెస్ అయిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు- 6.87 లక్షలు
ఎల్ఆర్ఎస్ ఫీజు పెండింగ్ ఉన్న దరఖాస్తులు- 8.65 లక్షలు
ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించిన దరఖాస్తులు- 2.6 లక్షలు
ప్రొసీడింగ్స్ ఇచ్చిన దరఖాస్తులు- 58,032

రాయితీపై ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించినా ఆశించినంత మేర రిజిస్ట్రేషన్లు జరగలేదు. ప్రజల నుంచి ప్రభుత్వం అనుకున్న మేర స్పందన కూడా రాలేదు. దీనిలో భాగంగానే.. మరో సారి ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించింది.ఇప్పటి వరకు 4 లక్షల మంది దరఖాస్తుదారులు రూ.1200 కోట్ల వరకు ఫీజు చెల్లించారు.



వర్తింపజేశారు.ఇదిలా ఉంటే లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) గడువు మార్చి 31తో ముగిసింది. దీంతో వన్ టైమ్ సెటిల్మెంట్ పథకాన్ని ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈసారి గడువు పెంచినప్పటికీ ఫీజులో రాయితీ 25 శాతం కాకుండా తగ్గించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఎల్ఆర్ఎస్ స్కీమ్ 2020లో బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ఉత్తర్వుల ఆధారంగా దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీతో ఫీజు చెల్లించేందుకు ఈ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది.ఈ పథకం అమలులో కొన్ని సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. అధికారులు వీటిని పరిష్కరించే లోపు గడువు సమయం ముగిసింది. దీంతో గడువు పొడిగించాలని వినతులు వస్తున్నాయి. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లోనూ పలువురు ఎమ్మెల్యేలు ఎల్ఆర్ఎస్ ఓటీఎస్ గడువును ఏప్రిల్ చివరి వరకూ పొడిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో పాటు ప్రభుత్వానికి ఆశించిన స్థాయిలో రెవెన్యూ రాకపోవటంతో గడువు మరోసారి పొడగించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. కొన్ని పరిమితులతో గడువు మరోసారి పొడిగించారు. ఏప్రిల్ 30వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పథకం అమలు తర్వాత కొన్ని సాంకేతిక సమస్యలు కూడా ఎదురయ్యాయి. దీనిని అధికారులు పరిష్కరించేలోపే గడువు తేదీ సమీపించింది. దీంతో వరుసగా ఉగాది, రంజాన్ పండుగల నేపథ్యంలో చివరి రెండు రోజులు కార్యకలాపాలు సాగలేదు. ఈ నేపథ్యంలో గడువు పొడిగించాలని ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తడంతో.. వీటిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఓటీఎస్‌ను మరో నెల రోజులు పొడిగించింది.2024-25 ఆర్థిక సంవత్సరం చివరి రోజున అంటే మార్చి 31న 43,700 మంది ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ఫీజు చెల్లించారు. ఆ ఒక్క రోజే ఫీజు కింద దాదాపు రూ.124 కోట్ల మేర ఆదాయం వచ్చినట్లు అధికారాలు తెలిపారు. అయితే ఈ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నేడు నిర్ణయం తీసుకోగా.. ఏప్రిల్ 1వ తేదీన కూడా ఎల్ఆర్ఎస్ కింద ఫీజు చెల్లించిన దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీని

## నేతలు మరింత కష్టపడాలి



-మొదటిపేజీ తరువాయి

పెద్దలను కలిశారు. అధిష్టానం పెద్దలతో తెలంగాణ రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలపై నేతలు చర్చించారు. 2008లో సోనియా గాంధీని కలిశానని పాత జ్ఞాపకాలను ఆది శ్రీనివాస్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై జంతర్ మంతర్‌లో పాల్గొన్నట్లు సోనియాకు విప్ ఆదిశ్రీనివాస్ వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని ఈ సందర్భంగా నేతలకు సోనియా గాంధీ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఎప్పుడూ కాంగ్రెస్‌కు వెన్నంటే ఉన్నారని వారికి చేసే మేలు ప్రజలు మరవరని అన్నారు. బీసీ రిజర్వేషన్లు బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పులు తెస్తాయని ఉద్ఘాటించారు. నేతలు మరింత కష్టపడాలని అందరికి సంక్షేమ పథకాలు అందించాలని సోనియా గాంధీ సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై పార్లమెంట్‌లో మోదీ ప్రభుత్వంతో బలంగా కొట్లాడుతామని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్ర వైఖరిని మీరు ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ తెలిపారు. సోనియా, రాహుల్ గాంధీ లతో భేటీ అనంతరం టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడారు.

**బీసీలకు మంత్రి పదవులపై చర్చ.**

బీసీలకు మరో రెండు మంత్రిపదవులు ఇవ్వాలని కోరామని. ఇద్దరికీ ఇచ్చే అవకాశం ఉందని టీపీసీసీ చీఫ్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీలకు మంచి చేసిన ఘనత కాంగ్రెస్‌దేనని చెప్పారు.

## అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. భారీ వర్షం, ఈదురుగాలులతో రాజధాని హైదరాబాద్ నగరంలో లొతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్ల పై నీటి నిల్వలు లేకుండా ట్రాఫిక్ సమస్య, విద్యుత్ అంతరాయాలు లేకుండా జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, విభాగాలు సమన్వయం తో పని చేయాలని సీఎం ఆదేశించారు. విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాల్లో వెంటనే సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో జలమయమైన కాలనీల్లో ప్రజలకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని సీఎం సూచించారు. ట్రాఫిక్ సమస్యను సాధ్యమైనంత త్వరగా క్లియర్ చేసి వాహనదారులు త్వరగా ఇళ్లకు చేరుకునేలా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది చేపట్టే సహాయక చర్యల్లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కూడా వర్షాలు, ఈదురుగాలులు, వడగండ్లు పడుతున్నందున జిల్లాల కలెక్టర్లు, పోలీసు అధికారులు, అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు

## ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై విచారణ తుది తీర్పును రిజర్వ్ చేసిన 'సుప్రీం కోర్టు'



-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. రాణా కేసు పూర్తిగా ప్రత్యేకమైందని.. ప్రస్తుత అంశానికి సరిపోదని సింఘ్వి పేర్కొన్నారు. అయితే, జస్టిస్ బీఆర్ గవాయ్ స్పందిస్తూ రాణా కేసులో జోక్యం చేసుకొని అనర్హత విధించిందని ప్రస్తావించారు.మీ దృష్టిలో 'రీజనబుల్ టైమ్' అంటే ఏంటని సింఘ్విని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. సుప్రీంకోర్టుకు వచ్చిన తర్వాత న్యాయవాదుల తీరు పూర్తిగా మారిపోతుందని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన వ్యాఖ్యలను మరోసారి ధర్మాసనం ఎదుట పాడి కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది ప్రస్తావించారు. అసెంబ్లీలో మాట్లాడితే ఏ కోర్టు నుంచైనా రక్షణ ఉంటుందని భావించారని న్యాయవాది సుందరం పేర్కొన్నారు. కనీసం సీఎం స్వీయ నియంత్రణ పాటించలేరా?.. గతంలో ఎలాంటి ఘనే జరిగిన తర్వాత కూడా ఇలాగే వ్యవహరిస్తే ఎలా? అని అంటూ సింఘ్విని జస్టిస్ గవాయ్ ప్రశ్నించారు. ప్రతిపక్షం నుంచి అంతకు మించిన రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఉన్నాయని సింఘ్వి తెలుపగా.. ఇప్పుడు అవన్నీ అప్రస్తుతమని పక్కన ధర్మాసనం పక్కనపెట్టింది. సీఎం మాటలు కోర్టు ధిక్కారం కిందకు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. తాము సంయమనం పాటిస్తున్నామని.. మిగతా రెండు వ్యవస్థలు అదే గౌరవంతో ఉండాలని జస్టిస్ గవాయ్ వ్యాఖ్యానించారు. స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తే కోర్టు కేసులతో తీవ్రస్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని చూశారని స్పీకర్ కార్యదర్శి తరఫు న్యాయవాది పేర్కొనగా.. సింగిల్ జడ్జి సూచనలు పాటిస్తే కేసు ఇక్కడి వరకు వచ్చేది కాదని.. సుప్రీంకోర్టులో పిటిషన్ వేసిన తర్వాతే నోటీసులు ఇచ్చారని జస్టిస్ గవాయ్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలుగా గెలిచి.. కాంగ్రెస్‌లో చేరినవారిపై అనర్హతపై సుప్రీంకోర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై బుధ, గురువారాల్లో విచారణ జరిపిన ద్విసభ్య ధర్మాసనం.. తుది తీర్పును రిజర్వ్ చేసింది.

## సుప్రీంకోర్టు నిర్ణయంపై కిషన్‌రెడ్డి రియాక్షన్

ఢిల్లీ: కంచ గచ్చిబౌలి భూమిలో పర్యావరణ విధ్వంసంపై 'స్టే' విధిస్తూ.. సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 400 ఎకరాల్లో పర్యావరణం, జీవ వైవిధ్యతను కాపాడాలంటూ అన్ని వర్గాల ద్వారా జరుగుతున్న ఆందోళనలను సుప్రీంకోర్టు పరిగణన లోకి తీసుకుని.. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించింది" అని కిషన్‌రెడ్డి చెప్పారు. హైకోర్టు రిజిస్ట్రార్ ఇచ్చిన తీర్పులోని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని.. వెంటనే ఈ భూముల్లో చెట్ల నరికివేతను తక్షణమే ఆపేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం నెలరోజుల్లో ఓ నిపుణుల కమిటీని ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. ఆరు నెలల్లో కమిటీ నివేదిక ఇవ్వాలని చెప్పింది. సుప్రీంకోర్టు నిర్ణయం.. విద్యార్థులు చేస్తున్న పోరాటానికి ప్రతిఫలం దక్కినట్లుగా భావిస్తున్నాము" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# విత్తన,ఎరువుల పురుగు మందుల డీలర్లకు శిక్షణ

**రామాయంపేట,ఏప్రిల్03(సూర్యరేఖ)** రామాయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో గల రామాయంపేట నిజాంపేట నార్సింగి చేగుంట మండలాలకు చెందిన విత్తన, పురుగు మందుల డీలర్లకు విత్తన, పురుగుమందుల చట్టాలపై,నెలవారి నివేదికలను ఆన్ లైన్ విధానంలో పొందుపరిచే పద్ధతిపై గురువారం రైతువేదిక రామాయంపేటలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ వ్యవసాయ సంచాలకులు రాజ్ నారాయణ మాట్లాడుతూ. ఎరువుల, పురుగుమందుల విత్తన చట్టాలకు అనుగుణంగా డీలర్లు విత్తన,పురుగు మందుల వ్యాపారం చేయాలని తెలిపారు.అదేవిధంగా ఈ చట్టాలకు అనుగుణంగా వ్యాపారం నిర్వహించే క్రమంలో నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. విత్తన,ఎరువులు పురుగు మందుల అమ్మకము,



నిలువ వివరాలను ఫార్మ్ డి,అపెండిక్స్ బి రూపంలో వ్యవసాయ శాఖకు ప్రతి నెల అందజేయాలని పేర్కొన్నారు.ఈ నివేదికలను ఆన్ లైన్ లో లైసెన్స్ మేనేజ్మెంట్ సిస్టంలో పొందుపరచి నివేదికలను అందించాల్సి ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నార్సింగి మండల వ్యవసాయ అధికారి యాదగిరి,నిజాంపేట మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి వ్యవసాయ విస్తీర్ణాధికారి ప్రవీణ్ తో పాటు డివిజన్ పరిధిలో ఎరువుల,విత్తనాల డీలర్లు పాల్గొన్నారు.

## ఏబీవీపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసిన పోలీసులు



**రామాయంపేట,ఏప్రిల్03(సూర్య రేఖ)** హైదరాబాద్? సెంట్రల్? యూనివర్సిటీ (హెచ్?సీయూ) భూములను కాపాడేందుకు అక్కడకు వెళు తున్న ఏబీవీపీ నాయకులను పోలీసులు ముందస్తుగా గురువారం నుంచే అరెస్టు చేసి ఆయా పోలీస్?స్టేషన్లలో ఉంచారు.ఈ క్రమంలో ఏబీవీపీ విద్యార్థి సంఘం నాయకుడు శశికాంత్ ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హెచ్?సీయూలో భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని అన్నారు. విద్యార్థి హక్కులపై దాడి చేయడం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.క్యాంపస్లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా విద్యార్థులపై లాఠీఛార్జిలు చేయడం, భూములను వేలం వేయడాన్ని ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వనరులు సమకూర్చుకోవడంలో విఫలమై ప్రభుత్వ భూములు అమ్మడం మొదలుపెట్టారని దుయ్యబట్టారు.భూముల అమ్మకాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని,లేనట్లయితే విద్యార్థి సంఘాల తరపున పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## చత్రపతి శివాజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన చత్రపతి యువసేన



**రామాయంపేట,ఏప్రిల్03(సూర్య రేఖ)** రామాయంపేట మండలం కేంద్రంలో గురువారం మరాఠా యోధుడు చత్రపతి శివాజీ వర్ధంతి కార్యక్రమాన్ని ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు.ఛత్రపతి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన మార్గంలో యువత ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఛత్రపతి యువసేన అధ్యక్షులు కన్నాపురం కృష్ణ గౌడ్,నవాత్ మహేష్, మధునాల స్వామి గౌడ్,బొందుగుల రాజు,దేవుని రవి,కటికే రాజు,పేరుక రాజు,భాస్కర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల గురించి సత్యాగ్రహ దీక్ష





**శివంపేట,మార్చి03(సూర్య రేఖ)** తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు శాసనసభలో ఆమోదం తెలిపి పార్లమెంటుకు పంపించిన సందర్భంగా పార్లమెంటులో బిల్లును పాస్ చేసి షెడ్యూల్ తొమ్మిదిలో పెట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా తిరిగి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ పంపించవలసిందిగా జంతర్ మంతర్ వద్ద సత్యా గ్రహదీక్ష ఆమరణ దీక్ష చేస్తున్న బత్తుల సిద్దేశ్వర పటేల్ పర్వత సతీష్ కుమార్ పటేల్ ను అరెస్టు చేశారు.అయినా వదలకుండా మూడు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న హిందూ బీసీ మహాసభ జాతీయ అధ్యక్షులు భత్తుల సిద్దేశ్వర,తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్రం నుంచి పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు వచ్చి సంఘీభావం తెలుపుతూ మూడురోజులుగా మద్దతుగా ఓబీసీ ఇంటల్ష్ వల్ పొలం జాతీయ అద్యక్షుడు ఆళ్ళ రామకృష్ణా హిందూ బీసీ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పర్వత సతీష్ కుమార్ పటేల్,ఓబీసీ అజాద్ సంఘం అధ్యక్షుడు జంకని సంజయ్,అంబేద్కర్ అజాద్ సంఘం అధ్యక్షుడు కొంగర నరహరి,చాపర్తి కుమార్,సామాజిక విప్లవోద్యమ నాయకులు బండారి గంగాధర్,సామాన్య కార్యకర్త గడ్డం మెహన్ రెడ్డి,డాక్టర్ పరికిపండ్ల అశోక్,బీసీ సంఘం జాతీయ అద్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తదితరులు సంఘీభావం ప్రకటించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**రామాయంపేట,ఏప్రిల్03(సూర్య రేఖ)** రామాయంపేట మండలం కాట్రియాల గ్రామానికి చెందిన మైలారం రమేష్ కు ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.32 వేలు,గట్టగారి లతకు రూ.17500 చెక్కులను మెదక్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు గురువారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా అందజేశారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న బాధిత కుటుంబాలకు ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని అన్నారు.ఈ చెక్కులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే రోహిత్ రావుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కమ్మరి రమేష్ చారి,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రామయంపేట,ఏప్రిల్03(సూర్య రేఖ)** రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో గురువారం రేషన్ షాప్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్నబియ్యం పంపిణి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టేకుమట్ల సత్యనారాయణ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు టంటం మస్తాన్ బాబు,పార్టీ కార్యకర్తలు,గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..నిరుపేద ప్రజలకు రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ విషయంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుంకరి రవికుమార్,యూత్ ఉపాధ్యక్షులు బోనాల సత్యం,వడ్ల ముత్యం,డీలర్ బాగాగౌడ్,దిడ్డి బాబు,నర్సాగౌడ్,శాలిపేట చందు,మాదూరి కిష్టయ్య,వడ్డె మహేష్,ఎర్ర ప్రభాకర్,సురేష్ గౌడ్, భూమా రమేష్, సాయగౌడ్,మాదూరి శ్యామయ్య,ఇప్ప రవితేజ,ఇప్ప భూపాల్,పల్లె భరత్, బాణప్పగారి నవీన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,నర్సగల్ల పోలు,కల్వల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## 400 ఎకరాలు కొంటే... అంతే..

# కేటీఆర్ మాస్ వార్నింగ్

**హైదరాబాద్ :** రేవంత్ సర్కార్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీపై కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించే తీరు ఏ మాత్రం బాగోలేదని కేటీఆర్ ఫైరయ్యారు. విద్యార్థులను, ప్రకృతిని రేవంత్ ప్రభుత్వం నానా ఇబ్బందులు పెడుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్ లో మీడియాతో ఆయన మాట్లాడారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వివాదంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. ఓ వైపు తెలంగాణ హైకోర్టు ఛీవాట్లు పెడుతున్నా.. ప్రభుత్వం తీరు మాత్రం మారడం లేదని మండిపడ్డారు. హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా రేవంత్ సర్కార్ తీరు మారదా అని ప్రశ్నల వర్షం కురిపించారు. ముఖ్యమంత్రి అంటే బాస్ కాదని.. ప్రజా సేవకుడని కేటీఆర్ అన్నారు. అర్ధరాత్రి బుల్డోజర్లతో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోకి ఎందుకు వెళ్తున్నారని నిలదీశారు. ఇప్పటికే హైడ్రాపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వివాదంలో విద్యార్థులను మంత్రులు చులకనగా మాట్లాడుతున్నారని కేటీఆర్ ఫైరయ్యారు. రేవంత్ సర్కార్ నిర్మించే ఫ్యూచర్ సిటీకి 14 వేల ఎకరాలు ఉండగా హెచ్సీయూ లో ఉన్న భూమిని ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. హెచ్సీయూ లో వన్యప్రాణులు లేవని ఎలా చెబుతారని కేటీఆర్ ప్రశ్నించారు. దయచేసి ప్రభుత్వం అమ్మకానికి పెట్టే కంచె గచ్చిబౌలి 400 ఎకరాలను ఎవరు కొనవద్దని అన్నారు. ఇప్పుడు కంచె గచ్చిబౌలి భూములను ఎవరు కొన్న తప్పకుండా ఇబ్బందులు పడాల్సి వస్తుందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చేది తమ ప్రభుత్వమేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాలపై ఇదే తమ కమిట్ మెంట్ అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే అతిపెద్ద ఎకో పార్క్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఎవరైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు కొంటే మళ్లీ వెనక్కు తీసుకుంటామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అద్భుతమైన పార్క్ గా మార్చి హెచ్సీయూకు కానుకగా ఇస్తామని కేటీఆర్ చెప్పుకొచ్చారు.రేవంత్ ప్రభుత్వానిది రియల్ ఎస్టేట్ ఆలోచన అని తీవ్ర ఆరోపణలు చేశారు. హెచ్సీయూ భూములపై ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే తాము ఉద్యమం చేస్తామని కేటీఆర్ హెచ్చరించారు. ప్రభుత్వ భూములంటే ప్రజలవే అని.. సీఎం ధర్మకర్త మాత్రమేనని



అన్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిపోయి.. ప్రభుత్వ పెద్దలు ఇష్టమొచ్చినట్లుగా చేస్తామంటే కుదరదని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇప్పటికైనా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములపై రేవంత్ ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని ఆయన చెప్పారు.

# బచ్చురాజుపల్లి లో ఉచిత మెగా వైద్య శిబిరం








**నిజాంపేట,ఏప్రిల్03(సూర్యరేఖ)**మండల పరిధిలోని బచ్చరాజ్ పల్లి గ్రామంలో గురువారం మల్లారెడ్డి హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రముఖ సంఘ సేవకుడు గట్టు ప్రశాంత్ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది.ఈ ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్, థైరాయిడ్,మొదలగు వైద్య పరీక్షలు నిర్వహించి గ్రామంలోని సుమారు 200 మందికి ఉచిత టాబ్లెట్లు అందించారు.అవసరమైన వారికి 60 మందికి పైగా చెవి ముక్కు,గొంతు థైరాయిడ్, గర్భసంచి,శరీర సంబంధ వ్యాధులకు గాను ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి వీలుగా మల్లారెడ్డి హాస్పిటల్ వారి ఉచిత బస్సు ప్రయాణం ఉచిత ఆపరేషన్ సౌకర్యం కల్పిస్తుందన్నారు.అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.క్రమంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటుకు గట్టు ప్రశాంత్, ను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రాములు,మల్లారెడ్డి హాస్పిటల్ బృందం డాక్టర్ అఖిలేష్,భవ్య,స్టాఫ్ నర్స్ లు అరుణ, ప్రవణి,ఫార్మా అంకిత,మార్కెటింగ్ మేనేజర్ ఎండి. మహమ్మద్,నాగప్ప,గ్రామస్తులు అంజయ్య, నక్క రవి,బోడపట్ల శ్రీనివాస్,హంసమ్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలందరికీ రేషన్ బియ్యం సరఫరా చేయండి





**భూకబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూములను కాపాడండి..**
**ఎంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత..**

**బెల్లంపల్లి,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో సన్న బియ్యం పంపిణీ ప్రారంభ వానికి విచ్చేసిన బెల్లంపెల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్,మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,లకు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో అర్హులైన ప్రజలందరికి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ చేయాలని,భూ కబ్జాదారుల చెర నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉగాది పర్వదిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ 1వ తేదీ నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం హర్షనీయమని, కానీ అర్హులైన ప్రతి ఒక్కరిని రేషన్ కార్డులు పంపిణీ చేయించకపో వడం, అలాగే పాత రేషన్ కార్డులలో పేర్లు తొలగిస్తేనే కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తామని చెప్పడంతో చాలామంది తమ పేర్లను రేషన్ కార్డుల నుండి డిలీట్ చేయించుకున్నారు, దీనివల్ల లబ్ధిదారులకు చాలా నష్టం వాటిల్లిందని అలాగే కొంతమంది పేర్లను యాడ్ చేసుకున్నప్ప టికీ ఉన్న రేషన్ కార్డులో ఆ పేర్లు రాకపోవడం వల్ల లబ్ధిదారులకు లబ్ధి చేకూరడం లేదని,వెంట నే ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారి జాబితాను వార్డుల వారిగా రేషన్ షాపుల వారికి అందజేయాలని,వారికి కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలని తెలిపారు.బెల్లంపల్లి పట్టణంలోని కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూములను భూకబ్జాదారులు కబ్జా చేస్తున్నారని,అధికారులకు సైతం ఎన్నోసార్లు వినతి పత్రాలు అందజేసిన కబ్జాదారులపై చర్య తీసుకోకపోవడంతో శోచనీయమన్నారు. కొంత మంది అధికారుల,ప్రజా ప్రతినిధుల అండదండ లతో యదేచ్ఛగా కబ్జా చేస్తున్నారని, భూ కబ్జాదా రులక బంధహస్తాల నుండి ప్రభుత్వ భూముల ను కాపాడి పరిరక్షించాలని, భూకబ్జాదారులపై పిడి యాక్ట్ పెట్టి అరెస్టు చేసి జైలుకు పంపించా లని,అప్పుడే కొంతో గొప్పో ఈ భూ కబ్జాలు ఆగుతాయని, కొంతమంది భూకబ్జాదారులు నకిలీ పేపర్లను సృష్టించి న్యాయస్థానాలను ఆశ్రయించి స్టేలు తెచ్చుకుంటున్నారని,వీటి పైన అధికారులు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం లేదని, వెంటనే రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ భూమి అని నిర్ధారిస్తూ ఈ స్టేలను సవాలు చేస్తూ న్యాయస్థా నంలో వీరికి వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేయాలని, ప్రభుత్వ భూములను కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ యు పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,నాయకులు రాజశేఖర్, శ్రీనివాస్,వంశీ తదితరులు పాల్గొన్నారు

# సన్న బియ్యం ఘనత ప్రధాని నరేంద్ర మోడీదే

**: బీజేపీ**

**ఉప్పల్,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు గొప్ప వరమని,ప్రధాని నరేంద్ర మోడీ చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరుగుతుందని బిజెపి సీనియర్ నాయకులు పేర్కొన్నారు.గురువారం చిలుకానగర్ డివిజన్ ఆదర్శనగర్ కాలనీలోని చౌక ధరల దుకాణంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ గొంగులూరి శ్రీనివాస శర్మ,కంటెంట్ కార్పొరేట్యూర్ పర్వేసింగ్, ఎం.సతీష్ కుమార్,దేవసాని బాలచందర్,పుప్పాల వెంకటేష్,పి. రామరాజు యాదవ్,అజయ్ గుప్తా, పలుగుల యాదగిరి,ఆకుల ఆంజనేయులు, విద్యా సాగర్, పురుషోత్తం రెడ్డి,ఏ.సూరి, యాదగిరి, రాజు,ఆది, శ్రీనివాస్ చారి,పాండు తదితరులు





హాజరయ్యారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల సన్న బియ్యం ఇస్తుందిని, దానికి కేవలం ఒక కిలో బియ్యం రాష్ట్ర ప్రభుత్వం కలిపి మొత్తం ఆరు కిలోల బియ్యం లబ్దిదారులకు వస్తున్నాయని కానీ మొత్తం తామే ఇస్తున్నట్లు రేవంత్ సర్కారు గొప్పలు చెప్పు కోవడం సిగ్గుచేటని సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది అని బిజెపి నాయకు లు విమర్శించారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీవో రాజిరెడ్డి..



**నిజాంపేట,ఏప్రిల్3(సూర్యరేఖ)** మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో గురువారం ఉపాధి హామీ పనులను స్థానిక ఎంపీడీవో రాజిరెడ్డి పరిశీలించారు.కూలీలకు రూ.307 వేతనం వచ్చే విధంగా పనిచేయాలని ఉపాధి కూలీలకు సూచించారు.అలాగే నందగోకుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు.ప్రభుత్వం ఇస్తున్నటువంటి రూ.5 లక్షల వ్యవధిలోనే ఇండ్ల నిర్మాణం చేపట్టాల న్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ శ్రీనివాస్,కార్యదర్శి వెంకట నరసింహా రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల కోసం పోరాడుతున్న విద్యార్థులను అరెస్ట్ లు చేయడం దారుణం..

**ఏబీవీపీ రాష్ట్ర నాయకులు బండారి ప్రశాంత్..**




**నిజాంపేట,ఏప్రిల్ 03(సూర్యరేఖ)** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడేందుకు చలో హెచ్ సియు కార్యక్రమానికి తరలిన ఏబీవీపీ విద్యార్థి నాయకులను నిజాంపేట పోలీసులు గురువారం ఉదయం ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర నాయకుడు బండారి ప్రశాంత్ మాట్లాడు తూ...హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ (హెచ్ సియు)భూములను కాపాడేందుకు పోరాడుతున్న విద్యార్థులను ముందస్తుగా అరెస్టు చేయడం దారుణమన్నారు. క్యాంపస్‌లో 400 ఎకరాల భూమిని ప్రైవేటీకరించ డాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం దారుణమని,ఇలాంటి చర్యలకు పూనుకోవడం సిగ్గుచేటు అన్నారు.ఇందిరమ్మ పాలనలో ప్రజల ను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచిందని ఆరోపించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులపై దమనకాండ ఆపాలని,హెచ్ సియు భూము లను రక్షించాలన్నారు. విద్యార్థుల గొంతును నొక్కాలని చూస్తే, తెలంగాణ లో ఆత్మగౌరవ ఉద్యమం మరింత మిన్నంటుతుంది. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి యువత ఏకమై ప్రభుత్వంపై ప్రతిఘటన తప్పదని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## పిల్లల్లో ప్రతిభ సృజనాత్మకతను వెలికి తీయాలి..

**పిల్లల వైద్య నిపుణురాలు డాక్టర్ సింధూర మునుకుంట్ల..**
**ఏవే మారియా స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే**



**ఉప్పల్,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)**రామంతపూర్ ప్రధాన రహదారిలోని ఏవే మారియా స్కూల్లో గురువారం పిపి వన్ నుండి ఒకటవ తరగతి వరకు ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు పంపిణీ చేసి గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ పిల్లల వైద్య నిపుణురాలు రెయిన్బో పిల్లల ఆసుపత్రి (హిమాయత్ నగర్) సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ సింధూర మునుకుంట్ల మాట్లాడుతూ...ప్రతి విద్యార్థిలో ప్రతిభ,సృజనాత్మకత శక్తి ఉంటుందని, వాటిని వెలికి తీయడానికి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రు లు ఎంతో కష్టపడి తమ పిల్లలను చదివిస్తారని,విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయానికి తగ్గట్టుగా క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఫాదర్ జయప్రతాప్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలకు రాజకీయ పార్టీలు కురుమలకు 10 శాతం టికెట్లు కేటాయించాలి






**రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ**

**ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా దొడ్డి కొమురయ్య 98వ జయంతి ఉత్సవాలు..**

**ఉప్పల్,ఏప్రిల్ 03( సూర్యరేఖ)** ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమరయ్య 98వ జయంతి ఉత్సవాలను ఉప్పల్ రింగు రోడ్ లో ఘనంగా నిర్వహించారు.రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ మాట్లాడుతూ...ఐక్యంగా ఉండి రాజ్యాధికారం కోసం అందరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.జనాభాలో కురుమలు 10 శాతం ఉన్నారని,అన్ని రాజకీయ పార్టీలు కురుమలకు 10 శాతం టికెట్లు ఇచ్చి స్థానిక ఎన్నికలలో సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్,రాష్ట్ర బీజేపీ నాయకులు గొరిగే కృష్ణ మాట్లాడుతూ...దొడ్డి కొమురయ్య కురుమ ఆశయాలు సాధించడానికి పోరాటం చేయాలని సూచించారు.ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేశ్ మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని అందరు కులజుల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కురుమ సంఘం కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది గొరిగే మల్లేష్ కురుమ,ఉప్పల్ జోన్ అధ్యక్షులు రేవు కృష్ణ కురుమ, జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ, వెలుగు గుట్ట దేవాలయం చైర్మన్ జన్నీ రఘుకురుమ,జోన్ సంయుక్త కార్యదర్శి కొంద్ర హనుమంతు కురుమ,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందాం వెంకటేష్ కురుమ,రాష్ట్ర బీజేపీ నాయకులు కొల్లు బాలరాజు కురుమ, ఉప్పల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్ల కృష్ణ కురుమ, సలహాదారు గొరిగే ఐలయ్య కురుమ,కోశాధికారి సాగ పెంటయ్య కురుమ గొరిగే చిన్న నరసింహ, బట్కీర్ బీరప్ప కురుమ, మోటే నరసింహ కురుమ,మేకల జ్ఞానేశ్వర్ కురుమ, ప్రచార కార్యదర్శి కర్రే శ్రీనివాస్ కురుమ,నోముల మైసయ్య కురుమ,యూత్ ప్రెసిడెంట్ ముత్యం గారి రాకేష్ కురుమ,గొరిగే ఐలేష్ కురుమ,కర్రే రాజు కురుమ,కౌశిక సత్యనారాయణ కురుమ గొరిగె మహేష్ చంద్ర కురుమ,గొరిగే శివాజీ కురుమ,గొరిగే మహేష్ కురుమ,సోము బాలకృష్ణ కురుమ,శాగలక్ష్మణ్ కురుమ,కరికే మహేష్ కురుమ, కరికే నాగరాజు కురుమ,బర్ల బాలరాజ్ కురుమ, బండ సురేష్ కురుమ,గొరిగే శ్రీకాంత్ కురుమ, పరశురాం కురుమ,సుధాకర్ కురుమ,మరాఠీ శ్రీను కురుమ,గొరిగే భరత్ కురుమ,గొరిగే నాగమణి కురుమ,సోము బాలమణి కురుమ,బండారి మంజుల కురుమలు పాల్గొన్నారు.

# ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్





**పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం ఎమ్మెల్యే,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..**

**బెల్లంపల్లి,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** బెల్లంపల్లి డప్పు సెట్ లైన్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో ప్రతి పేదవారికి ఇంటికి సన్న బియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారనిఅన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తామన్నారు. అందులో భాగంగా,ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన,కుటుంబా లకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది" అని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పథకం సజావుగా అమలవ్వాలని, బియ్యం పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అక్రమాలను సహించేది లేదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అనంతరం,ఎమ్మెల్యే ప్రజలతో మాట్లాడి,వారి సమస్యలను తీసుకొని పరిష్కారం కోసం సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,ఆర్డీవో హరికృష్ణ, తహసిల్దార్ జోష్ణ,తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ శ్వేతా శ్రీధర్ ప్రభుత్వ అధికారులు,మండల నాయకులు, గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు,లబ్ధిదారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఐఆర్ ఎస్టిఎ కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ శేఖర్ బాబును సన్మానించిన మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు



**ఉప్పల్,ఏప్రిల్ 03(సూర్యరేఖ)** ఆల్ ఇండియా రైల్వే సిగ్నల్ టెలికమ్యూనికేషన్ స్టాఫ్ అసోసియేషన్( ఏఐఆర్ ఎస్ టిఎస్ ఏ)డివిజనల్ కార్యదర్శిగా మల్లాపూర్ అన్నపూర్ణ కాలనీకి చెందిన డాక్టర్ కటార్ల శేఖర్ బాబు నియమితులయ్యారు. కార్యదర్శిగా నియమితులైన డాక్టర్ శేఖర్ బాబును మల్లాపూర్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,బిజెపి సీనియర్ నాయకులు,మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో డాక్టర్ శేఖర్ బాబును ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కేశవరం ఆంజనేయులు మాట్లాడుతూ...శేఖర్ బాబు మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.ఆయన రైల్వే శాఖలో విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు.డాక్టర్ శేఖర్ బాబు రైల్వే శాఖలు చేసిన సేవలకు ఎన్నోసార్లు ప్రశంసా పత్రాలు అవార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి యాదగిరి బి.మహేష్ న్యాయవాది రవి,తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో వ్యాధులు దూరం..

**ఆయుష్ యోగా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ సత్యారెడ్డి**

**ఈనెల 5 నుంచి బాలభారతి స్కూల్లో ప్రత్యక్షంగా, ఆన్ లైన్ లో శిక్షణ తరగతులు ప్రారంభం..**



**ఉప్పల్,ఏప్రిల్ 03(సూర్యరేఖ)** ఆహార నియమాలతో నియమబద్ధమైన జీవనశైలి తగినంత విశ్రాంతితో పాటు నిత్యం యోగసాధన చేసిన వారు గుండె సంబంధిత వ్యాధుల నుంచి తప్పించుకో వచ్చని ఆయుష్ యోగా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ దొడ్ల సత్యారెడ్డి అన్నారు.రామంతపూర్ బాల భారతి స్కూల్ లో 'యోగాసనాలు వ్యాధుల నివారణ' అనే అంశంపై మాట్లాడారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...అధిక రక్తపోటు మధుమేహం,ఉబకాయం,థైరాయిడ్,సైనస్ మైగ్రేన్ తలనొప్పి,కీళ్ల నొప్పులు తదితర వ్యాధులను యోగా థెరపీ ద్వారా నివారించవచ్చన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రతిరోజూ ఉదయం సాయంత్రం,స్థానిక బాలభారతి పాఠశాలలో ప్రత్యక్షంగా ఆన్లైన్ ద్వారా శిక్షణ తరగతులు ఈ నెల 5 నుంచి ప్రారంభిస్తు న్నామని ఆసక్తి కలిగిన వారు 9246173775 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## నిజాంపేటలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం..



**నిజాంపేట,ఏప్రిల్3(సూర్యరేఖ)** మండల కేంద్రంలో గురువారం మేఘావృతమై ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది.గత రెండు మూడు రోజులుగా ఎండ తీవ్రతకు జనాలు సతమతమవుతున్న నేపథ్యంలో ఈ వర్షం కురవడంతో ఊరటనిచ్చింది. అదేవిధంగాఈ అకాల వర్షాలకు చేతికొచ్చిన వరి, మొక్కజొన్న పంటలకు నష్టం జరుగుతుందని రైతులు ఆవేదన గురవుతున్నారు.మండలంలో అక్కడక్కడ పెద్ద ధ్వనులతో పిడుగుల శబ్దాలు వినిపించాయి.ఈ ఉరుములు మెరుపులతో కూడిన వర్షానికి కరెంట్ అంతరాయం ఏర్పడింది.

## దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం కృషి చేయాలి

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్,ఏప్రిల్ 03(సూర్యరేఖ)** తెలంగాణ చైతన్య జ్వాల,సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా వారికి మల్లాపూర్ డివిజన్ ఎలిఫెంట్ సర్కిల్ చౌరస్తాలోని బీరప్ప దేవాలయం ఆవరణలో మేడమ్ ఉన్న ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకొని సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు పునరంకితమవుదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మీర్ పేట హౌసింగ్ బోర్డు డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్ , హమాలీ శ్రీనివాస్, గట్టయ్య, బక్కయ్య వీర స్వామి, మల్లేష్ బండి లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మండల ట్రస్మా ప్రెసిడెంట్ గా బాణాల విజయేందర్ రెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** ఉప్పల్ మండల ట్రస్మా ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలలో సర్ మౌంట్ స్కూల్ ఫౌండర్ బాణాల విజయేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు.అతి చిన్న వయసులోనే కష్టాన్ని, మనోధైర్యాన్ని నమ్ముకొని ముందుకు సాగే విజేయేందర్ రెడ్డి అణతి కాలంలోనే అంచెలంచెలుగా ఎదుగుతూ, ట్రస్మా కార్యవర్గంలో చేరిన కొద్ది రోజులకే ప్రెసిడెంట్ పదవిని స్వీకరించారు.ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ. ప్రెసిడెంట్ అనే బాధ్యతయుతమైన పదవిని సంతోషంగా స్వీకరిస్తున్నానన్నారు.సమస్య అనే తెలియగానే వారి దగ్గరికి వెళ్లి సమస్యను పరిష్కరించడమే కాకుండా అలాగే ఉప్పల్ మండలలో ఉన్న ప్రైవేట్ స్కూల్ చిన్న,పెద్ద అని తేడా లేకుండా వారు ఎదుర్కొన్నటువంటి సమస్యలను వాటిని అధిగమించే దిశగా పరిష్కారాలను చేస్తానని, ట్రస్మా అభివృద్ధికి ఉప్పల్ మండల ట్రస్మా స్కూల్స్ అభివృద్ధి కి ఎల్ల వేళలా






కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికలకి ఎలక్షన్ ఆఫీసర్ గా మేడ్చల్ మల్కాజ్గిరి ట్రస్మా ప్రెసిడెంట్ నాగరాజు వ్యవహరించారు.నాగరాజు మాట్లాడుతూ... మండల్లో ఉన్న స్కూల్స్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ ఎన్నికలలో జనరల్ సెక్రెటరీగా జాన్సన్ జాన్ మాథ్యూ, ట్రెజరర్ గా సత్యనారాయణ ఎన్నుకోబడ్డారు.ఈ కార్యక్రమానికి అతిధులుగా విచ్చేసినటువంటి నాగరాజు,షేక్ మదర్,సతీష్ శ్రీనివాస్,దన్ సాగర్, సత్యనారాయణ,జాన్సన్, ఇస్మాయిల్, అల్తాఫ్,ఐవీ రెడ్డి,నితేందర్,చందన,శ్రావ్య, రాజు, గోపి పాల్గొని ఎన్నికలని విజయవంతం చేశారు.

# బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలి

### మ్మెల్యేకు వినతి పత్రం అందించిన యూనియన్ లీడర్ నాయకుడు కట్ట రామ్ కుమార్

**బెల్లంపల్లి,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో ఆటో డ్రైవర్లు తాగునీరు లేక సతమతమవుతున్నారు.యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్ ఆయన మాట్లాడుతూ...ఆటో స్టాండ్ లపై తాగునీరు సమస్యలు పరిష్కారం చేయాలని, బెల్లంపల్లి పట్టణంలో గత 30 ఏళ్ల నుండి ఆటోని జీవనాధారంగా కుటుంబం పోషించుకున్న ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఆటో నడుపుకుంటున్న ఆటో డ్రైవర్ కోసం భోజన విశ్రాంతి భవనం ఏర్పాటు కు కృషి చేయాలని తెలిపారు.బెల్లంపల్లి పట్టణ నియోజకవర్గ ప్రాంత ప్రజలక ఆటో డ్రైవర్ల కోసం ఆటో స్టాండ్ లపై ప్రత్యేకంగా ఇంకొక మిక్ టాయిలెట్స్ చేయించగలరని తెలిపారు. అలాగే ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ పథకం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ కార్పొరేషన్ లోన్లు మీ ద్వారా ప్రత్యేకంగా మంజూరు చేయించగలరని తెలిపారు. మహాలక్ష్మి



పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని,ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యేకి నీతి పత్రం ద్వారా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణంలోని సీనియర్ కౌన్సిలర్ గెల్లి రాజలింగు బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ తో పాటు సమావేశ అధ్యక్షులు షేక్ సర్దార్ హలీ వైస్ ప్రెసిడెంట్లు భాస్కర్,రాజ్ కుమార్, సోషల్ మీడియా ఇంచార్జ్ కిరణ్,ఆటో డ్రైవర్స్ గుడిసెల వెంకటేశ్వర్లు భరత్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపాటి వర్షానికే జలమయమైన జాన్సన్ గ్రామర్ స్కూల్ రోడ్డు





### జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తా కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

**ఉప్పల్,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** గురువారం మధ్యాహ్నం వాన దంచికొట్టింది. సుమారు అర గంటకు పైగా కుండపోత వర్షం కురిసింది.ఈ భారీ వర్షానికి వరద పోటెత్తింది.కురిసిన వర్షానికి నాచారంలోని జాన్సన్ గ్రామర్ స్కూల్ రోడ్డు పూర్తిగా జలమయమైంది.దీనికి కారణం అయినా పాత బాక్స్ డ్రైన్ పూర్తిగా పూడికతో నిండి ఉండడం వల్ల వచ్చిన నీళ్లు వెళ్లకుండా అక్కడే వర్షపు నీరు నిలిచిపోతుంది. ఈ స్థానంలో ఒకటిన్నర అడుగుల వర్షపు నీటి డ్రెయిన్ లైన్ నిర్మాణం చేపట్టినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందని కార్పొరేటర్ వెల్లడించారు. తాత్కాలికంగా అధికారులతో కలిసి కార్పొరేటర్ నీళ్లు వెళ్లే విధంగా చర్యలు చేపట్టడం జరిగింది.ఈ సమస్యను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తొందరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్, నాచారం డివిజన్ మాజీ అధ్యక్షులు మేకల ముత్యంరెడ్డి,విజయ్,వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మైసమ్మఆలయ అభివృద్ధికి కృషి చేస్తా..

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** కాప్రా డివిజన్ పరిధిలోని వంపుగూడ కమ్యూనిటీ హాల్ వద్ద నూతనంగా ఏర్పాటు చేస్తున్న బంగారు మైసమ్మ దేవాలయం నూతన ఆలయానికి భూమి పూజ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్,కిట్టు ఆలయ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న రవిస్ బ్రిలియంట్ లో 'స్పెన్ ఎక్స్ పో'..

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 03** భారత అంతరిక్ష పరిశోధ సంస్థ నేతృత్వంలోని జాతీయ రిమోట్ సెన్సింగ్ సెంటర్,కెఐ ల్యాబ్ సహకారంతో కాటేదాన్ శాంతినగర్ లోని రవిస్ బ్రిలియంట్ స్కూల్ ఆవరణలో ఈనెల 5వ తేదీన 'స్పెస్ ఎక్స్ పో' నిర్వహిస్తున్న ఆ పాఠశాల కరస్పాండెంట్ ఎస్.ఆర్. రజినీకాంత్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగే ఈ ఎక్స్ పోలో విద్యార్థులకు పరిశోధనల నమూనాల తయారీకి కావలసిన అద్భుతమైన అనుభవం లభించనుందన్నారు. విద్యార్థుల్లో సామాజిక,ఆర్థిక సమస్యల పరిష్కారాలను చూపే ఆలోచనల దిశగా ప్రదర్శన ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్,అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి కె.శంకర్ రాథోడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేంట్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి తదితరులు హాజరవుతారని రజినీకాంత్ తెలిపారు.

## భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై గ్రీవెన్స్..

**నిజాంపేట,ఏప్రిల్03(సూర్యరేఖ)** రైతులు విద్యుత్ వినియోగదారుల సమస్యలపై ఈ నెల 4న సీజీఆర్ఎఫ్ ఫోరం ఆధ్వర్యంలో మెదక్ విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ శంకర్,రైతుల పక్షాన ఎల్ టి లైన్ మిడిల్ పోలు,ట్రాన్స్ఫారంలకు ఏబీసీ లేకపోవడం,పొలం మధ్యలో ఉన్న ట్రాన్స్ఫర్లు గడ్డమీదికి తేవడం,డీడీలు కట్టిన ట్రాన్స్ఫారంలో ఇవ్వకపోవడం లాంటి సమస్యలను పరిష్కరించేందుకు భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కారం కొరకు భారతీయ కిసాన్ సంఘ్ వారు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని జిల్లా సహాయ కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.ఈ సమావేశానికి వచ్చేటప్పుడు ప్రతి ఒక రైతు ఆధార్ కార్డు బిల్లు రసీదు తీసుకురావాలని రైతులకు కోరారు.

## మంచిర్యాల జిల్లా కేంద్రంలో భారీ వర్షం..



**మంచిర్యాల,ఏప్రిల్ 03(సూర్యరేఖ)** గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. అధిక ఉష్ణోగ్రత ఎండ తీవ్రతతో సతమతమవుతున్న వ్యాపారులు ప్రయాణికులు ఆకస్మాత్తుగా మబ్బు ఏర్పడి ఈదురుగాలులతో కూడిన వర్షం కురవడంతో వాతావరణం చల్లబడి స్థానికుల్లో కొంచెం ఆనందాన్ని ఇచ్చింది.

# సీతారామ కాలనీలో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్





**ఉప్పల్,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ లోని సీతారామ కాలనీలో గురువారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,మున్సిపల్ అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేశారు. సీతారామకాలనీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కాలనీ మాజీ అధ్యక్షులు బజార్ జగన్నాథ్ గౌడ్, కాలనీ సభ్యులు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ని కాలనీలోని పలు రోడ్లు మంచినీళ్ల పైపులైను వేయించిన తర్వాత రోడ్లన్నీ గుంటల మాయంగా మారాయని కాలనీలో నివసించే ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని తెలియజేశారు. స్పందించిన కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారుల తో కలిసి సీతారామ కాలనీలోని పలు వీధులను సందర్శించి బాగా దెబ్బతిన్న వీధులను వెంటనే నూతన ప్రతిపాదనలు తయారు చేసి సాంక్షన్ కి పెట్టాల్సిందిగా అధికారులను ఆదేశించడం జరిగింది.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ..ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో కాలనీలో నూతనంగా ప్రతిపాదన పెట్టిన అన్ని సీసీ రోడ్లకు వీలైనంత తొందరలో మంజూరు చేయించి నూతన సీసీ రోడ్లు నిర్మిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొక్కొండ జగన్,బంటి శ్యామ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ అధ్యక్షులు బజారు జగన్నాథ్ గౌడ్,బొట్టు రాజేష్, కాలనీ సభ్యులు సుబ్బా రావు,ధనంజయ, రాము, అంజిరెడ్డి,రంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ సమస్యలను పరిష్కరించాలి

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించిన యూనియన్ లీడర్ నాయకుడు కట్ట రామ్ కుమార్**



**బెల్లంపల్లి,ఏప్రిల్ 03(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో ఆటో డ్రైవర్లు తాగునీరు లేక సతమతమవుతున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆటో స్టాండ్ లపై తాగునీరు సమస్యలు పరిష్కారం చేయాలని తెలిపారు. బెల్లంపల్లి పట్టణంలో గత 30 ఏళ్ల నుండి ఆటోని జీవనాధారంగా కుటుంబం పోషించుకున్న ఉదయం వచ్చి సాయంత్రం వరకు ఆటో నడుపు కుంటున్న ఆటో డ్రైవర్ కోసం భోజన,విశ్రాంతి భవనం ఏర్పాటు కు కృషి చేయాలని సూచించారు.బెల్లంపల్లి పట్టణ నియోజకవర్గ ప్రాంత ప్రజలక ఆటో డ్రైవర్ల కోసం ఆటో స్టాండ్ లపై ప్రత్యేకంగా ఇంకొక మిక్ టాయిలెట్స్ చేయించాలని అని తెలిపారు.అలాగే ఇండ్లు లేని ఆటో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే ద్వారా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించగలరని, ప్రభుత్వ పథకం రాజీవ్ యువ వికాస పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ కార్పొరేషన్ లోన్లు మీ ద్వారా ప్రత్యేకంగా మంజూరు చేయించ గలరని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని,ఇప్పటికైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యేకి నీతి పత్రం ద్వారా తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణంలోని సీనియర్ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్,అధ్యక్షులు షేక్ సర్దార్ హలీ,వైస్ ప్రెసిడెంట్లు భాస్కర్,రాజ్ కుమార్,సోషల్ మీడియా ఇంచార్జ్ కిరణ్,ఆటో డ్రైవర్స్ గుడిసెల వెంకటేశ్వర్లు,భరత్ శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య

**దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి..**
**ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు..**
**హెచ్ కెపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లంపల్లి శ్రీనివాస్**




**రాజేంద్రనగర్,ఏప్రిల్ 03** తెలంగాణ పీడిత, అణగారిన వర్గాల చైతన్య జ్వాల దొడ్డి కొమురయ్య అని హెచ్ కెపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లంపల్లి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలను మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని బాబురెడ్డినగర్ లో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ కెపిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కొల్లంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ. భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన యోధుడు కొమురయ్య అని కీర్తించారు. దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. చంటనగరాల అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తిని పుణికి పుచ్చుకుని సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు, ప్రజాస్వామిక తెలంగాణ కోసం పునరంకితమవుదామని ఆయన పిలుపునిచ్చారు. మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.వెట్టి చాకిరీ,దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య సాహసాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.ఆయన త్యాగాలను గుర్తుచేసుకుంటూ,సమాజంలో సమానత్వం, న్యాయం,ఐక్యత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు జట్రం కృష్ణ, హెచ్ కెపిఎస్ కార్యదర్శి రామ్ చందర్, ఉప్పల్ శ్రీను,మల్లేష్,అశోక్ కుమార్,రాజ్ కుమార్, ప్రవీణ్,సన్నీ,ఆనంద్,రఘు, రవి,శేఖర్, శంకర్, శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఔట్ సోర్సింగ్ నియామకాలను రద్దు చేయాలి..

**నేడు కలెక్టరేట్ ముందు ధర్నా..**



**కామారెడ్డి,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఇటీవల నిబంధనల విరుద్ధంగా ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించిన ఉద్యోగులను వెంటనే తొలగించాలని,అక్రమాలకు పాల్పడిన వారిపైన క్రిమినల్ తీర్చమని నమోదు చేయాలని కోరుతూ తెలుగునాడు విద్యార్థి సమాఖ్య (టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు,తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు కుంబాల లక్ష్మణ్ యాదవ్,లు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,కుంభాల లక్ష్మణ్ యాదవ్,లు మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్యశాలలో ఇటీవలే కామారెడ్డి ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జరిపిన నియామకాలు అక్రమమని,ఒక్కొక్క అభ్యర్థి నుండి లక్షల రూపాయల తీసుకుని ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని ఏ పాతిపదికన ఉద్యోగాలు ఇచ్చారో కూడా ఇప్పటివరకు తెలియజేయడం లేదని అన్నారు.అవినీతికి పాల్పడిన ఏజెన్సీ నిర్వాహకుల పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అర్హులైన వారందరికీ ఉద్యోగాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ అక్రమాలను నిరసిస్తూ రేపు జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి గతంలో దరఖాస్తు చేసుకున్న వారందరూ రావాలని పిలుపునిచ్చారు.అన్ని రకాల అర్హతలు ఉన్నవారికి ఉద్యోగాల ఇవ్వకుండా డబ్బులు ఇచ్చిన వారికే ఉద్యోగాలు ఇవ్వడం కామారెడ్డి జిల్లాలోని అవినీతికి నిదర్శనంగా కనబడుతుందని,ఇలాంటి అవినీతి కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క నిరుద్యోగి పైన ఉన్నదని,లేకపోతే భవిష్యత్తులో ఇలాంటి అవినీతి అక్రమాలు పెరిగిపోతాయని అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

## పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలోని ప్రతి బూత్ లో నిర్వహించాలి.

**మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్.**



**కామారెడ్డి,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** ఏప్రిల్ 6 బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాల కార్యాచరణ కోసం బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు అధ్యక్షతన బీజేపీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా పదాదికారుల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే ఎన్ వి. ఎస్.ఎస్ ప్రభాకర్ హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..దేశములోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా బీజేపీ నిన్న ప్రవేశపెట్టిన వ్రక్ప్ బిల్లుపై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయనీ,ముస్లింలకు ఈ బిల్లు ద్వారా ఎలాంటి నష్టం జరగదని అన్నారు. అధికారంలోకి వస్తె దేశానికి మంచి చేయటమే బీజేపీ పని అని కేంద్రంలో బిజేపి ప్రభుత్వం అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుందని అన్నారు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లాలోని ప్రతి బూత్ లో నిర్వహించాలని,ప్రతి కార్యకర్త ఇంటిపై బీజేపీ జండా ఎగరవేయాలని అన్నారు.ఈ సందర్భంగా నరేంద్రమోది కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలని అన్నారు.బీజేపీ కార్యకర్తకి దేశం ప్రథమం,పార్టీ ద్వితీయం,ఆ తర్వాతే కుటుంబం అని అన్నారు.ఈ సమావేశంలో బిజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజు,మాజీ ఎమ్మెల్యే అరుణ తార, నాయకులు బాణాల లక్ష్మారెడ్డి,రంజిత్,మోహన్, రవీందర్ రావు,నరేందర్ రెడ్డి,కృష్ణరెడ్డి,బీజేపీ నాయకులు పాల్గొన్నారు

సూర్య తెలుగు దినపత్రిక



# సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకోం..

**నంది వేణు**



**కామారెడ్డి,ఏప్రిల్ 03(సూర్యరేఖ)**సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఊరుకోం అని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నంది వేణు అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీజేవైఎం జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంలో జంతువులు సామాన్య మానవులు బ్రతకలేని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవడం కోసం ఎన్ని ఉద్యమాలు అయినా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించడంలో విఫలమైందని దుయ్యబట్టారు. విశ్వవిద్యాలయం భూములను కాపాడుకోవాలని పర్యవరణాన్ని మూగజీవాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న అమాయక విద్యార్థులపై లాటి చార్జ్ చేయడంపై బాధ్యతగా వహిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు నంది వేణు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిలర్ సభ్యులు,విపుల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,నాయకులు భరత్,లక్ష్మీపతి, రాజేష్,రాజగోపాల్, సురేష్, సంజయ్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయండి..



**శివంపేట,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** నర్సాపూర్ సాయి కృష్ణా గార్డెన్ లో ఈనెల 4వ తేదీన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ,పేద బడుగు బలహీన వర్గాల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత సన్న బియ్యం పథకం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు.కావున మండల నాయకులు కార్యక్రమాన్ని విజయవంతం తెలిపారు.

## అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్ కు శుభాకాంక్షలు తెలిపిన బీసీ ఉద్యోగులు..



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 03** ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ అగ్రికల్చర్ కాలేజీలో నూతనంగా నియమితులైన అగ్రికల్చర్ కాలేజ్ అసోసియేట్ డీన్ డాక్టర్ గోవర్ధన్ రాజేంద్రనగర్ బీసీ ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.అసోసియేట్ డీన్ ప్రిన్సిపల్ కు,బీసీ టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగులు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ అగ్రికల్చర్ కాలేజీని, యూనివర్సిటీని ముందుకు తీసుకెళ్తామని అసోసియేట్ డీన్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉపేందర్, డాక్టర్ చైతన్య,డాక్టర్ ప్రశాంత్,అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి దశరథ్,రమేష్, జనార్ధన్, గణేష్,ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి





**బీఆర్ఎస్ నాయకులు**

**మణికొండ,ఏప్రిల్ 03** మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయమని బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు అన్నారు.గురువారం గుడ్ మార్నింగ్ మణికొండలో భాగంగా బీఆర్ఎస్ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని సాయిరాం కాలనీలో సందర్శించారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు.డ్రైనేజ్ మొత్తంగా వచ్చి సాయిరాంకాలనీ వద్ద కలుసుకొని ముందుకు సాగుతున్నందు వల్ల ప్రతీ ఇంటి వారు వారం వారం పని కట్టుకొని డ్రైనేజ్ క్లీన్ చేయించుకోవాల్సి వస్తుందన్నారు.వీధి దీపాలు గత చాలా రోజులుగా వెలుగడం లేదని,పర్యవసానంగా వయోజనులు చీకట్లో క్రింద పడడం కూడా జరిగిందని,ఈ విషయమై విద్యుత్శక్తి అధికారులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని తెలిపారు.వీధి కుక్కల బెడద తీవ్రంగా ఎదుర్కొంటున్నామని ఆ విషయమై నేడు పసి బాలికపై వీధి కుక్కలు దాడి చేయబోగా ప్రత్యక్షంగా చూడడం బాలికను కాపాడడం జరిగిందని వివరించారు.ఎండాకాలం రాక ముందు నుండే నీటి ఎద్దడి మొదలైందని,వేళా పాలా లేకుండా కేవలం అరగంట సేపు మాత్రమే మంచి నీటి సరఫరా అవుతుందని స్థానిక ప్రజలు తెలిపారు. మున్సిపల్ అధికారులు వీదులను శుభ్ర పరచడానికి సఫాయి కర్మాచారులను వారం రోజులకు ఒక మారు పంపడం వలన వీధి మొత్తంగా చెత్తతో నిండి ఉంటున్నదని అన్నారు. ఎగుడు దిగుడు రహదారులతో ద్విచక్ర వాహన దారులు ఢీకొట్టుకుంటున్నారని తెలిపారు. అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు అధికారు లను కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుట్టమీది నరేందర్,బుద్ధోలు బాబు, మల్యాద్రి నాయుడు,శ్రీనివాస్ చారి,సంఘం శ్రీకాం త్,కిరణ్ యాలాల, బండమీది మల్లేష్,భాను చందర్,సుమనళిని,బొడ్డు శ్రీధర్,చెరుకూరి బాలాజీ, రమణ మూర్తి,రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో సన్నబియ్యం పంపిణీ దేశానికి ఆదర్శం

**పేదల కడుపు నింపడానికే సన్న బియ్యం సరఫరా..**
**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు..**



**పెద్దపల్లి,ఏప్రిల్ (సూర్య రేఖ)** పెద్దపల్లి మండలం చీకురాయిలో రేషన్ దుకాణంలో గురువారం లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ. గ్రామాల్లో పేద ప్రజల ఆకలి గోస తీర్చేందుకు దేశంలోనే మొట్టమొదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు. పేదలకు సమృద్ధిగా సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా సరఫరా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలోని రేషన్ షాపులలో తెల్లకార్డు దారులకు ఇక నుంచి ప్రతి నెల సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని,వానాకాలం వరి పంట కొనుగోలు సమయంలో రైతులకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించి సన్న రకం ధాన్యం కొనుగోలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేయించి పేదలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, పెద్దపల్లి నియోజకవర్గంలో చౌక ధరల దుకాణాల ద్వారా ఇక నుంచి సన్న రకం బియ్యం మాత్రమే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజయ్య, మాజీ జడ్పీటిసి బండారి రాంమూర్తి, మార్కెట్ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, మాదిరెడ్డి నర్సింహరెడ్డి, మండల సుధాకర్ రెడ్డి,ఓదెల శ్రీనివాస్,నర్రా కుమార్, సదయ్య, జక్కుల సందీప్, మల్లయ్య, శ్రీనివాస్, శెంకర్, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యం అందజేస్తున్నాం

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్.**



**కామారెడ్డి,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** లబ్ధిదారులకు నాణ్యమైన సన్నబియ్యాన్ని చౌక ధార దుకాణాల ద్వారా అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.రామారెడ్డి మండల కేంద్రంలో చౌక ధార దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో ఇప్పటివరకు 47% సన్నబియ్యాన్ని పంపిణీ చేశామని,రామారెడ్డిలో 70% పంపిణీ పూర్తయిందని తెలిపారు. లబ్దదారులతో నేరుగా మాట్లాడామని,సన్న బియ్యం పంపిణీ పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.రేషన్ షాపులో నాణ్యత, తూకంలో వ్యత్యాసం ఉంటే వెంటనే సివిల్ సప్లై అధికారులను సంప్రదించాలని ప్రజలకు ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సంజయ్ కుమార్,డిపిఓ మురళి,డిఎల్ పి ఓ.శ్రీనివాస్, తహసిల్దార్ ఉమలత,ఎంపీడీవో తిరుపతి,ఆర్ ఐ రవి కాంత్,పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ..



**శివంపేట,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** మెదక్ జిల్లా శివంపేట్ మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన మ్యాదరి లక్ష్మీనారికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 60 వేల చెక్కును పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాఘవ రెడ్డి, యువ నాయకులు బొమ్మిడాల శంకర్,బుర్ర మురళి గౌడ్,లు అందజేశారు.ఈ కార్యక్రమంలో బండారి నగేష్ ,బండారి ముత్యాలు, సంద్ర లక్ష్మయ్య,సాలె దశరథ్,బబ్బురి శ్రీను,పిల్లి అంజయ్య,కొత్తపల్లి నాగేష్,బుర్ర శ్రీను,బుర్ర విజయ్ గౌడ్,పెద్దపులి సతీష్,దినేష్ రెడ్డి, బాసంపల్లి నరసింహులు,గొల్ల స్వామి,గాన్ల ఆంజనేయులు,తలారి హనుమంతు,మ్యాదరి నరహరి,సంద్ర వేణు,గొల్ల శ్రీశైలం,కమ్మరి వినయ్, పిల్లి సుధాకర్,సంద్ర విష్ణు,ముస్కురి కన్నయ్య,కమ్మరి రాము,విష్ణువర్ధన్ రెడ్డి, బబ్బురి శివశంకర్,గుర్రాల భూపాల్,పిల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ..



**శివంపేట,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** నర్సాపూర్ లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో 11 గంటలకు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా శివంపేట మండలంలోని కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరుగుతుందని శివంపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణగౌడ్ తెలిపారు.

# ఘనంగా ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం





**మందమర్రి,ఏప్రిల్03(సూర్య రేఖ)** ప్రభుత్వ ఆదర్శ పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు.పుస్తకాలతో క్షణం తీరిక లేకుండా ఉన్న విద్యార్థులు ఉల్లాసంగా గడిపారు. పుస్తకాల సంచులు మోస్తూ బండెడు కష్టాన్ని భరించిన వారు ఉపశమనం పొందారు. హోంవర్క్,ప్రాజెక్టు పనులతో అలసిన వారు సేద తీరారు. పాఠశాల వార్షికోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.తమలో దాగి ఉన్న ప్రతిభను చూపి ఔరా అనిపించారు.ఈ వేడుకలకు ఎంఈఓ దత్తుమూర్తి, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి శ్రీనివాస్, ఏఎస్ఒ ఏ రాజ్ కుమార్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ జ్యోతిలు ముఖ్య అతిథిలుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించి ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయికి మించి మోడల్ పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని అన్నారు.విద్యార్థులకు బాల్యం నుండే క్రమశిక్షణ అలవర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు కూడా అతి గారాభం చేసి పిల్లల భవిష్యత్తును పాడు చేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఏ ఉపాధ్యాయులు కూడ విద్యార్థులను దండించాలని చూడరని,విద్యార్థుల బాగు కోసమే ఆలోచిస్తారని అన్నారు.పాఠశాలకి వెన్నెముక ప్రిన్సిపాల్ అయితే ప్రిన్సిపాల్ కు వెన్నెముక ఉపాధ్యాయులు అని అన్నారు. ఇంటర్మీడియట్ 10వ తరగతిలో జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో ఉన్నత ఫలితాలు సాధించడానికి ముఖ్య కారణం ఉపాధ్యాయులు బోధనతో పాటు తల్లితండ్రుల తోడ్పాటు కారణమని అన్నారు. విద్యార్థుల నైపుణ్యాన్ని వెలికితీసి క్రీడలు ఇతర రంగాలలో రాణించడానికి కారణమైన కోచ్ లు,పిఈటి లను ప్రిన్సిపల్ అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల ప్రోగ్రెస్ రిపోర్ట్ వివరిస్తూ 2023-24 విద్య సంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో ముగ్గురు 10/10 జిపిఏ,38 మంది విద్యార్థులు 9జిపిఏ సాధించి 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 2024-25 విద్య సంవత్సరంలో కూడా 60శాతానికి పైగా 9జిపిఏ సాధిస్తామనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి దత్తుమూర్తి మాట్లాడుతూ. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని,విద్యార్థులు బాగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా అతిథులను ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరం సన్న బియ్యం

### చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**చేగుంట,ఏప్రిల్03(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో రైల్వే స్టేషన్లో రోడ్ లో గల చౌక ధరల దుకాణం వద్ద దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో చిన్నారెడ్డి,ఎమ్మార్వో శ్రీకాంత్ చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ కోరారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సన్న బియ్యం తెలంగాణ పేద ప్రజలకు అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజలందరూ,పేదలు అందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా ఇస్తుందన్నారు.గ్యాస్ రూ.500 కే ఇస్తుందని,ఏకకాలంలో దేశ చరిత్రలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ ఒక సంవత్సరం లోపే చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,ముఖ్యంగా మహిళలకు ఎక్కడికి పోవాలన్నా ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన వారి కుటుంబానికి భారం కాకుండా ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు.మొదటి సంవత్సరంలోనే నిరుద్యోగ యువతి యువకులకు దాదాపు 56 వేల ఉద్యోగాలు నియామక పత్రాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ,ఉద్యోగాలు రాని వాళ్ళు కూడా సమాజంలో సుఖ సంతోషంగా ఉండాలని చెప్పి వారికి రాజీవ్ యువ వికాస్ పథకం కూడా తీసుకురావడం జరిగిందన్నారు.దాదాపు 6 లక్షల మందికి నాలుగు లక్షల రుణం వారికి అందించడం,వారు నిలదొక్కుకోవడానికి,అలాగే సమాజంలో నాకు ఉద్యోగం రాలేదని అసమానత రావద్దని చెప్పి యువతరంకు ఒక గొప్ప అవకాశం ఇచ్చిరని, కాబట్టి కార్యకర్తలు,నాయకులు 60 ఏళ్లలోపు వరకు ఎవరైనా తీసుకోవచ్చున్నారు.ఎవరైతే అర్హులు ఉన్నారో వారందరూ దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు.ఇది కచ్చితంగా ప్రజా ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా గాని కెసిఆర్ వల్ల దుబ్బాక నియోజకవర్గానికి అన్యాయం జరిగింది కానీ ఒక సంవత్సరం కింద తెలంగాణలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం వర్గానికి అత్యధిక నిధులు ఇచ్చినాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉండి కూడా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాకు నిధులు ఇచ్చి ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడటం అపోజిషన్ ఎమ్మెల్యే చెప్పిండు అంటేనే ఇది ప్రజా ప్రభుత్వం అని అన్నారు.కచ్చితంగా ఇది ప్రజా ప్రభుత్వం,ప్రజల సంక్షేమం కోసం ఏర్పడిన ప్రభుత్వం,ప్రజలు ఎన్నుకునే ప్రభుత్వం ప్రజల కోసమే పని చేసే ప్రభుత్వం కచ్చితంగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఏవైతే ఎలక్షన్ మేనిఫెస్టోలో ఉన్నాయో సంవత్సరంలోపే సాధించినాము.కచ్చితంగా ఆరు నూరైనా, నూరు అరైనా 5 సంవత్సరంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ,ఇది ప్రజల పార్టీ ప్రజల కోసం స్వతంత్రం తెచ్చిన పార్టీ,కాబట్టి రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మీరందరూ ఆశీర్వదించాలని,ఎందుకంటే మీరిచ్చే బలం తోటి స్థానిక ఎన్నికల్లో సర్పంచి కావచ్చు,జెడ్పిటిసి కావచ్చు, ఎంపీటీసీ కావచ్చు వారందరూ మీకోసం ప్రభుత్వం ద్వారా కృషి చేస్తారన్నారు.ముఖ్యంగా చేగుంట మండల రైతందానికి విజ్ఞప్తి చేస్తున్న రైతులు వరి పండించే వారికి,కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎవరైతే సన్నబియ్యం పండిస్తారో కచ్చితంగా వారికి రూ.500 బోనస్ ఇస్తామని చెప్పారు. మరి ఏదైతే పేద ప్రజలకు సన్న బియ్యం అందుతున్నాయంటే అది నిర్విరామంగా పేద ప్రజలకు అందాలంటే ప్రతి ఒక్క రైతు సన్న బియ్యం పండించాలి అని అన్నారు.

**అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగిన తర్వాత చెరుకు శ్రీనివాస్ రెడ్డి నాలుగు గ్రామాలు ఇబ్రహీంపూర్,రెడ్డిపల్లి,వడియారం,పెద్ద శివునూరు గ్రామాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిన్నారెడ్డి,ఎమ్మార్వో శ్రీకాంత్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,చౌక ధరల దుకాణం చిట్టబోయిన శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాసాయిపేట శ్రీనివాస్,జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్,పిఎసిఎస్ భాగయ్య,మ్యాకల పరమేష్,వెంగళరావు,భాస్కర్,సంద్రుగు శ్రీకాంత్,సాయి కుమార్ గౌడ్,మోహన్ నాయక్,డీలర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అందరూ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వక్ఫ్ బోర్డ్ బిల్లును అందరూ వ్యతిరేకించాలి..

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** కేంద్ర ప్రభుత్వం తక్కువ మెజార్టీ ఉన్నటువంటి మతాలపై ఒన్టి ఎద్దు పొకడ ప్రవర్తిస్తూ తాను చెప్పిందే వేదం మేము పట్టిన కుందేలుకు మూడే కాళ్లు అన్నట్టు ప్రవర్తిస్తూఎవరి మాటలు వినకుండా కుల మతాలను చిచ్చు పెట్టడానికి కొత్త కొత్త బిల్లులను తీసుకువచ్చి ముస్లింలను ఇబ్బందులకు గురి చేస్తుందని జానో జాగో ముస్లిం డెవలప్మెంట్ కేంద్ర కమిటీ సభ్యులు జమీర్ అహ్మద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ...రెండు పర్యాయాలు మోడీ ప్రభుత్వం ఏర్పడిన భారతదేశ ప్రజలకు చేసింది ఏమీ లేదని,రాజస్థాన్ రైతు నాయకులు ఢిల్లీ కేంద్రంలో ధర్నా చేస్తే వారిపై కాల్పులు జరిపి రైతు నాయకులను టెర్రరిస్టులు అని అవమానాలకు గురిచేసిందని,క్రీడాకారులను బిజెపి ఎంపీలు అత్యాచారం చేసే వారిపై ఎలాంటి కేసులు కూడా పెట్టలేదని,మోడీ ప్రభుత్వంలో గుండా గిరి, దాదా గిరి చేసే వారికే పెత్తనం దేశ పాలన గాడి తప్పిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.తాము పరిపాలించే పాలనలో ఎవరు ఎక్కడ తప్పులను ప్రశ్నిస్తారో అని దేశ ప్రజల దృష్టి మళ్లించడానికి లాక్ డౌన్,నోట్ల మార్పిడి,వక్ఫ బిల్లు లాంటి కొత్త చట్టాలను తీసుకువచ్చి దేశ ప్రజలు తమ పరిపాలనపై ప్రశ్నించకుండా ఉండడానికి వారి దృష్టిని మళ్ళించడంలో మోడీ ప్రభుత్వం అడ్డగోలు ప్రయత్నాలు చేస్తుందని ఆయన దుయబట్టారు.ఏం మతం మీద చెల్లించని పెత్తనం మోడీ ప్రభుత్వం అమిత్ షా ఎప్పుడు ముస్లింల వ్యతిరేక చట్టాల ఎందుకు వెతుకుతుందని,వీరి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ముస్లింలకు దేశ ప్రజలకు చేసిన మంచితనం ఒక్కటైన ఉందా అన్ని ఘర్షణలు ప్రజలు ఇబ్బంది పడేటటువంటి చట్టాలను తీసుకురావడం అనవసర నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేసి కోట్లు ఖర్చు పెట్టడం తప్ప,దేశానికి చేసిన ప్రయోజనం ఏమీ లేదని ఆయన అన్నారు.ఇప్పటికైనా వక్ఫ భూముల గురించి ప్రవేశపెట్టిన బిల్లును వెనక్కు తీసుకొని దేశ ప్రజలను సరైన మార్గంలో నడిపించడానికి మోడీ, అమిత్ షా దారులు వెతకాలి.కుల మతాల మధ్య చిచ్చు పెట్టడం సరికాదని ఆయన అన్నారు.ఈ బిల్లు వ్యతిరేక గురించి ముస్లింలంతా ఏకతాటిగా పోరాడాలని "అడగనిదే అమ్మైనా అన్నం పెట్టదు" ముస్లింలు అందరూ ఏకతాటిగా పోరాటం చెయ్యకుండా చేతులు కట్టుకొని ఉంటే ఇలాంటి మతన్మాద ప్రభుత్వానికి బుద్ధి రాదని తెలిపారు.బీసీ వర్గాలు తమ రిజర్వేషన్ గురించి కొట్లాడుతుంటే మరి మన మైనార్టీలు మన హక్కుల సాధనకు ఎందుకు పోరాటం చేయకూడదని ఆయన తెలిపారు.

## రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా..

పెద్దపల్లి డీసీపీ కరుణాకర్



**గోదావరిఖని,ఏప్రిల్ (సూర్యరేఖ)** రౌడీ షీటర్లు,పాత నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలని పెద్దపల్లి డీసీపీ కరుణాకర్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ...రౌడీ షర్ట్ ఉన్న ప్రతి ఒక్కరిపై ప్రత్యేక ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు.చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పెద్దపల్లి డిసిపి కరుణాకర్ అన్నారు.గురువారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. నేర వృత్తిని విడిచి కుటుంబ సభ్యులతో కలిసి మంచి జీవన ఉపాధి ఏర్పరచుకొని సత్ప్రవర్తనతో మెలగాలన్నారు.లేనియెడల చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మడత రమేష్,సీఐ ఇంద్రసేనారెడ్డి,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాతా శిశు ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మాతా శిశు ఆసుపత్రికి చేరిన రూ.35 లక్షల విలువ గల పరికరాలు



**పెద్దపల్లి,ఏప్రిల్ 03 (సూర్యరేఖ)** పెద్దపల్లి పట్టణంలోని మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తనిఖీ చేశారు.మాత శిశు సంరక్షణ కేంద్రంలో నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు వచ్చిన పరికరాలను కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ...ఐఓసిఎల్ సంస్థ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) క్రింద వార్మర్స్,డబుల్ సర్ఫర్ ఫోటో థెరపీ, ఆటోక్లేవ్,సక్షన్ అపారేటస్ బబ్ల్ సిపాప్,వెంటిలేటర్ ఇన్ఫ్యూశాన్ పంప్,సిరంజ్ పంప్ పోర్టబుల్ ఎక్స్ రే వంటి పరికరాలను అందించారని కలెక్టర్ తెలిపారు. నవజాత శిశు కేంద్రం ఏర్పాటుకు అవసరమైన రూ.35 లక్షల విలువ చేసే వివిధ వైద్య పరికరాలు మాత శిశు ఆసుపత్రికి చేరుకున్నాయని, వీటిని త్వరగా అమర్చి నవ జాత శిశు కేంద్రం ప్రారంభానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలో శానిటేషన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి,పిల్లల వైద్య నిపుణులు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## తన తండ్రి జ్ఞాపకార్థం మున్సిపల్ కార్మికులకు నూతన వస్త్రాలు అందించిన సోమ శ్రీనివాస్ గుప్తా



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 03** మున్సిపల్ కార్మికులకు తమ వంతుగా అండగా నిలుస్తామని సోమ శ్రీనివాస్ గుప్తా అన్నారు.గురువారం సోమ శ్రీనివాస్ గుప్త తండ్రి దివంగత సోమ జగన్నాథం గుప్తా జ్ఞాపకార్థం బాబుల్ రెడ్డినగర్ కాలనీలో ఆయన స్వగృహంలో జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ...మున్సిపల్ కార్మికులకు తన తండ్రి జ్ఞాపకార్థం నూతన వస్త్రాలు అందించినట్లు తెలిపారు.మున్సిపల్ కార్మికులకు అందించడం సంతోషంగా ఉన్నట్లు వివరించారు.అనంతరం మాజీ కౌన్సిలర్ మైలార్ దేవ్ పల్లి బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్ కురుమ మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాల ద్వారా మున్సిపల్ కార్మికులకు భరోసాను కల్పించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సోమ అశోక్,సోమ సందీప్,గట్టు ఆంజనేయులు, వనపర్తి ఆంజనేయులు,పీ.జగన్,ఎస్.హనుమంత్,సాగర్, కిషోర్, రమేష్, పూజారి రవి తదితరులు పాల్గొన్నారు.

# పి.జె.టి.ఎ.యు టైంస్కేలు ఉద్యోగులకి మూడు లక్షల రూపాయల గ్రాట్యుటీ





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి టైం స్కేల్ ఉద్యోగుల పాలాభిషేకం..

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 03** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న టైం స్కేలు ఉద్యోగస్తుల దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న పదవీ విరమణ ప్రయోజనాల అంశం నేటికి ఒక కొలిక్కి వచ్చింది. 2008వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి కాలంలో విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ వ్యవసాయ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకొన్నారు. ఆనాటి నుండి నేటి వరకు ఉద్యోగ భద్రత తప్ప మిగతా ఎలాంటి ప్రయోజనాలు లేకపోవటం,వాటి పరిష్కారానికి ఎలాంటి ప్రయత్నాలు జరగకపోవటం గమనార్హం. దాదాపు ప్రతి టైం స్కేలు ఉద్యోగి 35-40 సంవత్సరాలు విశ్వవిద్యాలయంలో సేవచేసి పదవీ విరమణ సమయంలో ఎలాంటి ఆర్థిక ప్రయోజనాలు లేక రిక్త హస్తాలతో నేటి వరకు పదవీ విరమణ చేయాల్సి వస్తుంది.ఇదే విషయాన్ని టైంస్కేలు ఉద్యోగస్తులు గత 17 ఏళ్ల నుండి ఎన్నో సార్లు విశ్వవిద్యాలయ యాజమాన్యానికి విన్నవించుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది.ప్రస్తుత ఉపకులపతి అల్దాస్ జానయ్య పదవీ బాధ్యతలు తీసుకున్న తర్వాత టైంస్కేలు ఉద్యోగస్తులు అపరిష్కృతంగా ఉన్న ఈ సమస్యను వారి దృష్టికి మరోసారి తీసుకువచ్చారు. విశ్వవిద్యాలయ యాజమాన్యం ఈ విషయాన్ని అధ్యయనం చేసి సానుకూలంగా స్పందిస్తూ గత నెల 25వ తేదీన జరిగిన విశ్వవిద్యాలయ పాలక మండలి సమావేశంలో చర్చించి ఒక నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం ప్రతి టైంస్కేలు ఉద్యోగికి పదవీ విరమణ సమయంలో మూడు లక్షల రూపాయల గ్యాట్యుటీ ఇవ్వాలని పాలక మండలి నిర్ణయించినట్లు ఉపకులపతి అల్దాస్ జానయ్య తెలిపారు. గురువారం విశ్వవిద్యాలయానికి సంబంధించిన వివిధ కళాశాలలు, పరిశోధనా సంస్థలలో పరిచేస్తున్న సుమారు 200 మంది టైంస్కేలు ఉద్యోగులు విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం ముందు సమావేశమై విశ్వవిద్యాలయ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉపకులపతి జానయ్య మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన,ఆలోచన మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయానికి అనుగుణంగా పాలక మండలి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఆనాడు రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ శాఖామాత్యులు రఘువీరారెడ్డి వేలాది మంది వ్యవసాయ కాంట్రాక్ ఉద్యోగులకు 2008 సంవత్సరంలో ఉద్యోగ భద్రత కల్పించగా నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అభిప్రాయం మేరకు ఉద్యోగ విరమణ ప్రయోజనమైన మూడు లక్షల రూపాయిల గ్రాట్యుటీ కల్పిస్తూ విశ్వవిద్యాలయం తీసుకున్న నిర్ణయాన్ని టైం స్కేల్ ఉద్యోగులు హర్షిస్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.

# హసన్ నగర్ మీరాలం చెరువు సమీపంలో బాలుడు దారుణ హత్య





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 03** హసన్ నగర్ మీరాలం చెరువు సమీపంలో గురువారం ఏకాంత ప్రదేశంలో ఏడేళ్ల బాలుడు దారుణ హత్యకు గురైన సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసుల తెలిపిన వివరాలు ఈ విదంగా ఉన్నాయి. రాజేంద్రనగర్ సర్కిల్ సులేమాన్ నగర్ డివిజన్ మహమూదనగర్ ప్రాంతానికి చెందిన రఫీక్ బ్యాండ్ వాయించే పని చేస్తుంటాడు.అతని కుమారుడు సింప్లాన్ (15) ఇంటి వద్దనే ఉంటాడు.బుధవారం రాత్రి రఫీక్ బ్యాండ్ వాయించడానికి వెళ్లగా సింప్లాన్ రాత్రి 10 గంటలకు స్నేహితులతో కలసి ఇంటినుంచి బయటకు వెళ్లాడు. ఉదయం మహమూద్ నగర్ ను అనుకుని ఉన్న మీరాలం చెరువు సమీపంలో సింప్లాన్ హత్యకు గురై పడి ఉన్నాడు.చూసిన స్థానికులు అత్తాపూర్ పోలీసులకు సమాచారం అందించారు.ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. మృతదేహం ఫోటోలను వాట్సాప్ ద్వారా పరిసర బస్తీల ప్రజలకు పంపిస్తే అతను మహమూద్ నగర్ కు చెందిన రఫీక్ కుమారుడు సింప్లాన్గా గుర్తించారు.విచారణలో స్నేహితులతో కలసి రాత్రి 10 గంటల సమయంలో బయటకు వచ్చిన సింప్లాన్ ను తెలిసిన మరో ముగ్గురు మిత్రులు కలసి హత్య చేశారని గుర్తించారు. సింప్లాన్ స్నేహితులకు లేని పోని మాటలు చెబుతు ఒకరికొకరు గొడవలు పడేటట్లు చేస్తున్నాడని అగ్రహించిన మిగతా వారు ఆ బాలుణ్ని ని ఇటుక రాళ్లతో మొఖంపై కొట్టి హత్య చేశారని తెలుసుకున్నారు. అనుమానితులను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. చెడు సహవాసం కారణంగా సింప్లాన్ హత్యకు గురైనట్లు పోలీసులు చెబుతున్నారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామని అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

## రాజేంద్రనగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.బందయ్యకు సన్మానం..

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 03** రాజేంద్రనగర్ కోర్ట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జీ.బందయ్యను బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.తనపై నమ్మకంతో ఓట్లేసి గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం మధ్యాహ్నం కొత్త గా ఎనికైనా బార్ అసోసియేషన్ కు పూర్తి బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని అయన తెలిపారు.ఈ సన్మాన కార్యక్రమంలో న్యాయవాదులు డి.భూపాల్, కోరని రవీందర్,గణేష్ క్రాంతికుమార్ ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.




## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులకు మోక్షం ఎప్పుడు అయోమయంలో లబ్ధిదారులు



| | | | |
|---|---|---|---|
| Marriage ID: | 2024KL171257668 | | |
| Application Status: | Amount Sanctioned for this Application.Deposited in PD Account of RDO | | Print Application |
| Batch ID: | KL476390 | | |
| Bride's Name: | BOINI MEENA | | |
| Bride's Father Name: | BOINI ESHWARAIAH | Caste/Sub-Caste: | BC-D/Mudiraj- Mutrasi- Tenugollu |
| DOB/Age: | 16-08-2001/22.0 | Family Income: | 120000.00 |
| Verified By: | Raikode MRO | Sanctioned By: | RDO Zaheerabad |
| Date Of Marriage: | 04-04-2024 | Amount Sanctioned: | Rs.100116 |

**అందోల్,ఏప్రిల్03(సూర్య రేఖ)**సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలంలో సుమారుగా 400 పైచిలుకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వకుండా సంవత్సరాలు గడిచాయి.స్టేటస్ చెక్ చేసుకుంటే లబ్దిదారుల అకౌంట్లో జమ అయినట్లు చూపిస్తున్నప్పటికీ ఇప్పటి వరకు చెక్కులు ఎప్పుడొస్తాయో..ఎవరు తెస్తారో..ఏంటో అని అయోమయంలో లబ్ధిదారులు ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి నెలకొందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏర్పడిందని లబ్ధిదారులు వాపోతున్నారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి ఆందోల్ నియోజకవర్గం రాయికోడ్ మండల నాయకులు తీసుకెళ్లారా లేదా అనే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.మంత్రి రాయికోడు మండలంపై ప్రత్యేక దృష్టి సారించి ఉన్నత అధికారులకు వెంటనే ఆదేశాలు జారీచేసి కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు వచ్చేలా చూడాలని,నిరుపేద కుటుంబ సభ్యులు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులు కోరుతున్నారు.

## వడియరం ప్రాథమిక పాఠశాల తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



**చేగుంట,ఏప్రిల్03(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం మెదక్ జిల్లా విద్యాధికారి గురువారం ఎంపీపీఎస్ వడియారం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వారు క్లాస్ రూమ్ పరిశీలన,మార్కుల రికార్డుల పరిశీలన,తర్వాత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చేగుంట పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో వసంత,ప్రియదర్శిని, సంతోషి మాత,సిఆర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించాలి

డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్లు



**మందమర్రి,ఏప్రిల్03(సూర్య రేఖ)** రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు సింగరేణి కార్మికులు,అధికారులు కృషి చేయాలని సింగరేణి డైరెక్టర్ పిపి వెంకటేశ్వర్లు,కార్పొరేట్ జిఎం సేఫ్టీ చింతల శ్రీనివాస్ లు కోరారు.రక్షణ చర్యలపై గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో వారు మాట్లాడుతూ..ఎలక్ట్రికల్,మెకానికల్,డిపార్ట్మెంట్ లు గనులకు సంబంధించి తీసుకోవలసిన రక్షణ చర్యలపై సేఫ్టీ రివ్యూ మీటింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గనుల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలు తగు సలహాలు సూచనలు అందించారు.ఎల్లప్పుడు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని సాధించడానికి ప్రతి ఒక్కరు సమిష్టి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజనల్ సేఫ్టీ జిఎం కే రఘుకుమార్,ఏరియా రక్షణ అధికారి రవీందర్,అన్ని గనుల రక్షణ అధికారులు,డిపార్ట్మెంట్ల ఇంజనీర్లు,పిట్ ఇంజనీర్లు,ఏరియా స్టోర్,ఏరియా వర్క్ షాప్,132 కేవీ,రామకృష్ణాపూర్,సిహెచ్పి సబ్ స్టేషన్ హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై యువకుడు ఆత్మహత్య



**చేగుంట,ఏప్రిల్03(సూర్య రేఖ)** పెళ్లి సంబంధాలు కుదరడం లేదని యువకుడు ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చేగుంట మండలంలోని చిన్నశివనూర్లో గురువారం చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన మెదక్ సంతోష్ గౌడ్(32) పెళ్లి సంబంధాలు చూసిన కుదరడం లేదని, మనస్థాపానికి గురై బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.






# 'హారర్' సినిమా సూపర్‌హిట్.. పార్ట్-3 కోసం లైన్ క్లియర్

కోలీవుడ్ దర్శకుడు అజయ్ జ్ఞానముత్తీకు గుర్తింపు తెచ్చిపెట్టిన చిత్రం 'డీమాంటీ కాలనీ' తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి గుర్తింపు దక్కింది. అరుళ్ నిధి కథానాయకుడిగా నటించిన ఈ హారర్ కథా చిత్రం 2015లో విడుదలై అనూహ్య విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో అజయ్ జ్ఞానముత్తు 9 ఏళ్ల తర్వాత డీమాంటీ కాలనీకి సీక్వెల్ చేశారు. ఇందులోనూ నటుడు అరుళ్ నిధినే కథానాయకుడిగా నటించారు. ఆయనకు జంటగా నటి ప్రియా భవానీ శంకర్ నటించారు. అరుణ్ పాండ్యన్, నటి మీనాక్షి గోవిందరాజన్ తదితరులు ముఖ్యపాత్రలు పోషించారు. పార్టు 1 కంటే మరింత భారీ బడ్జెట్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందిన ఈ చిత్రం గత ఏడాది తెరపైకి వచ్చి సూపర్ హిట్ అయ్యింది.కాగా ఈ చిత్రానికి పార్టు -3 ఉంటుందని చివరిలో లీడ్ ఇచ్చారు. దీంతో డీమాంటీ కాలనీ సీక్వెల్ గురించి ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. దీంతో ఆ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ప్రస్తుతం డిమాంటీ కాలనీ %-%3 చిత్రానికి సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, త్వరలోనే షూటింగ్‌ను ప్రారంభించి చిత్రాన్ని వచ్చే ఏడాది విడుదల చేయడానికి ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కాగా ఇందులోనూ అరుళ్ నిధినే హీరోగా నటించనున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన త్వరలో వెలువడే అవకాశం ఉంది.



# హీరోకి సక్సెస్ లేకుంటే ఇబ్బందులు తప్పవు

ఏ హీరోకైనా సక్సెస్, ఒక మార్కెట్ ఉండాలి. లేకుంటా ఆయన సినిమాల రిలీజ్ లకు ఇబ్బందులు తప్పవు. ఆరేళ్ల క్రితం నా సినిమాలు సరిగా ఆడకపోవడం వల్ల అప్పుడు నటించిన 28 డిగ్రీ మూవీకి బిజినెస్ జరగలేదు. ప్పటికి థ్రిల్లర్ జానర్ మూవీస్ ఇంతగా లేవు. ఇది లవ్ అండ్ థ్రిల్లర్ కాబట్టి సినిమా ఎవరికి చూపించినా కొన్ని ఛేంజెస్ చెప్పేవారు. సినిమాలో అది మార్చు ఇది మార్చు అని డైరెక్టర్ గారిని చాలా ఇబ్బంది పెట్టారు. ఓటీటీల్లో కూడా సరైన ఆఫర్స్ రాలేదు.పొలిమేర సక్సెస్ తర్వాత ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ వంశీ నందిపాటి గారు 28 డిగ్రీ సినిమా చూసి ఇంత మంచి ఎమోషన్, డ్రామా ఉన్న సినిమాను ఎందుకు రిలీజ్ చేయలేదు, నేను రిలీజ్ చేస్తా అని ముందుకొచ్చారు. 28 డిగ్రీ థియేటర్ లోనే కాదు రేపు టీవీ, ఓటీటీ ఏ వేదిక మీద రిలీజైనా ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అన్నారు యంగ్ హీరో నవీన్ చంద్ర అన్నారు. ఆయన హీరోగా నటించిన కొత్త సినిమా 28 డిగ్రీ ఈ చిత్రాన్ని ఎమోషనల్ థ్రిల్లర్ లవ్ స్టోరీతో రూపొందించారు "పొలిమేర" ఫేమ్ డైరెక్టర్ డా. అనిల్ విశ్వనాథ్. '28 డిగ్రీ చిత్రాన్ని వీరాంజనేయ ప్రొడక్షన్స్ బ్యానర్ పై యంగ్ ప్రొడ్యూసర్ సాయి అభిషేక్ నిర్మిస్తున్నారు. నవీన్ చంద్ర సరసన షాలినీ వడ్నికట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ నెల 4న థియేటర్స్‌లో విడుదల ?కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో నవీన్‌చంద్ర మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. ఆరేళ్ల కిందట ఈ మూవీ జర్నీ బిగిన్ అయ్యింది. ఒకరోజు రెస్టారెంట్ లో ఉండగా డా. అనిల్ విశ్వనాథ్ కలిసి తన దగ్గర స్టోరీ ఉందని చెప్పారు. రెండ్రోజుల తర్వాత కథ విన్నాను. చాలా యూనిక్ గా అనిపించింది. 28 డిగ్రీల టెంపరేచర్ లో తన జీవిత భాగస్వామిని కాపాడుకునే వ్యక్తి కథ ఇది. ఈ క్రమంలో ఆ జంట చేసిన ఎమోషనల్ జర్నీ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో ఆసక్తికరంగా సాగుతుంది. వినగానే ఈ కథ కొత్తగా ఉందని అనిపించింది. అప్పటికి నాపై అందాల రాక్షసి మూవీ ఎఫెక్ట్ చాలా ఉండేది. ఆ మూవీ తర్వాత కొన్ని వేరే జానర్ మూవీస్ చేసినా లవ్ స్టోరీ మూవీస్ లో ఎక్కువ ఆఫర్స్ వచ్చేవి. "28లీ%జ%" సినిమాను బిగిన్ చేశాం. ఆ మూవీలో నేను తప్ప మిగతా అంతా కొత్త వాళ్లే. ఫస్ట్ డే షూటింగ్ తర్వాత డైరెక్టర్ అనిల్ మూవీని బాగా తెరకెక్కించగలడనే నమ్మకం ఏర్పడింది. 28 డిగ్రీ సినిమా రెండు ప్రాంతాల్లో జరుగుతుంది. ఒకటి వైజాగ్, రెండోది జార్జియా. ఫస్ట్ అమెరికా అనుకున్నాం కానీ ఆ టైమ్ లో విదేశీ ఆర్టిస్టులకు ఎంట్రీ కష్టంగా ఉండేది. జార్జియా వెళ్లినప్పుడు కూడా రెండుసార్లు రిజెక్ట్ అయి వెనక్కి వచ్చాం. ఆ తర్వాత లోకల్ గా ఈ వార్త బాగా ప్రచారం కావడంతో మళ్లీ చిత్రీకరణకు పర్మిషన్ ఇచ్చారు. మన కుటుంబ సభ్యుల్లో ఎవరికైనా సమస్య ఉంటే మనం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటాం. అప్పుడు కష్టం కూడా ఇష్టంగా మారుతుంది. మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ అయిన కార్తీక్, అంజలి ప్రేమించుకుని పెళ్లి చేసుకుంటారు. వాళ్లిద్దరు డాక్టర్స్ గా సెటిల్ అవుతారు. అయితే అంజలికి అనారోగ్య సమస్య వల్ల ఆమెను 28 డిగ్రీ టెంపరేచర్ లోనే చూసుకోవాలి. ఇలా నిజంగా ఎవరికీ జరగదు. పుస్తకాల్లో ఉన్న ఒక థియరీని తీసుకుని దాన్ని సినిమాటిక్ గా మలిచారు మా డైరెక్టర్. డాక్టర్ కాబట్టి అనిల్ విశ్వనాథ్ సినిమాలో మెడికల్ టర్మ్స్ చాలా డీటెయిల్డ్ గా రాశారు. కోవిడ్ తర్వాత థ్రిల్లర్స్, యాక్షన్ మూవీస్ ఎక్కువయ్యాయి. మూవీస్ లో హింస పెరిగింది. సొసైటీలో కూడా హింస పెరిగింది. ఎక్కడ చూసినా క్రైమ్ న్యూస్ వింటూనే ఉన్నాం. సినిమాల్లోనూ అలాంటి క్రైమ్స్ చూసేందుకు ప్రేక్షకులు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నేను హీరోగా చేసే సినిమాలకు ప్రొడక్షన్ సైడ్ స్ట్రాంగ్ గా ఉన్నారా లేదా అని చూసుకుంటున్నాను. క్యారెక్టర్స్ చేస్తే అది లైఫ్ లీడ్ చేయడానికి, కొంత డబ్బు సంపాదించడానికి, నా క్రాఫ్ట్ ను కెరీర్ ను లైఫ్ ను బ్యాలెన్స్ చేసుకుంటూ చేస్తున్నా. అరవింద సమేత వీర రాఘవలో నేను చేసిన క్యారెక్టర్ కు చాలా మంచి పేరొచ్చింది. నా కెరీర్ కు టర్నింగ్ పాయింట్ అయ్యింది. ఇప్పుడు అదే బ్యానర్ లో రవితేజ హీరోగా నటిస్తున్న మాస్ జాతర చిత్రంలో ఓ సరికొత్త క్యారెక్టర్ లో నన్ను చూస్తారు.




# ఆ సీన్ కావడం వల్లే తప్పలేదు

డీజే టిల్లుతో ఒక్కసారిగా స్టార్‌గా మారిన టాలీవుడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ. గతేడాది టిల్లు స్క్వేర్‌తో మరో అభిమానులను మెప్పించిన సిద్ధు సినిమాతో అలరించేందుకు రెడీ అయిపోయాడు. సిద్ధు- బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో వస్తోన్న సరికొత్త యాక్షన్ మూవీ జాక్. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సిద్ధు మాట్లాడారు. మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలిచ్చారు. అయితే జాక్ ట్రైలర్‌లో ఎక్కువగా బూతు పదాలు ఉపయోగించడంపై సిద్ధును ప్రశ్నించారు. అవును.. బూతులు వాడాం.. కానీ అక్కడ సీన్‌కు తగినట్లుగానే పెట్టాల్సి వచ్చిందని సిద్ధు అన్నారు. ఈ విషయంలో హీరో క్యారెక్టర్‌కు.. ఆ సమయంలో ఎమోషన్‌కి ఆ డైలాగ్స్ పెట్టామని తెలిపారు. పీక్ క్లైమాక్స్ కావడంతో ఆ ఎమోషన్‌కు అది కరెక్ట్ అని అలా చేసినట్లు సిద్ధు వెల్లడించారు. అలాగే మీ మూవీ సెన్సార్ పూర్తయిందా? అని ప్రశ్నించగా.. ఆ విషయం తనకు ఇంకా తెలియదని బదులిచ్చారు. కాగా.. ఈ చిత్రంలో సిద్ధు సరసన బేబీ ఫేమ్ వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించింది. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఈ నెల 10న థియేటర్లలో సందడి చేయనుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,